సామాన్యుడి ఆయుధం

# ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

పేజీలు : 8

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 283 పేజీలు: 8 బుధవారం 26 -2-2025 వెల: 5/రూ -



విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606


## పుతిన్ నియంత కాదు: ట్రంప్

ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌తో భేటీ అయిన అమెరికా అధ్యక్షుడు

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం త్వరలోనే ముగుస్తుందని ప్రకటన

ఉక్రెయిన్ సార్వభౌమత్వాన్ని పణంగా పెట్టొద్దన్న మాక్రాన్



2లో

## అస్సాంలో నూతన శకం

డబుల్ ఇంజన్ ప్రభుత్వంతో శరవేగంగా అభివృద్ధి

ఆర్థిక వ్యవస్థ రూ.6 లక్షల కోట్లకు చేరింది

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం

## ఈ ఏడాదే అన్నదాతా సుఖీభవ

- రాష్ట్రంలోని ప్రజలందరికీ వర్తింపు
- పీమియం ప్రభుత్వమే కడుతుంది
- ఎన్టీఆర్ వైద్యసేవ కింద 25 లక్షలు
- ప్రార్థనాలయాల జోలికొస్తే వెన్నెముక విరగ్గొడతాం
- 2026 జూన్ 12 నాటికి 5 లక్షల ఇళ్ల నిర్మాణం
- స్కూల్స్ తిరిగి ప్రారంభించేనాటికి మెగా డీఎస్సీ
- ఒక్కో రైతుకు 3 విడతల్లో రూ.20 వేల సాయం
- ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా 'సూర్యఘర్' పథకం

అమరావతి,: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. "రాష్ట్రంలోని ప్రజలందరికీ రూ. 2,50,000 ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తున్నాం. ఇందుకు అవసరమైన ప్రీమియం ప్రభుత్వమే బీమాసంస్థలకు చెల్లిస్తుంది. ఆ తర్వాత రూ. 25 లక్షల వరకు అయ్యే వైద్యం ఖర్చులను ఎన్టీఆర్ వైద్యసేవ కింద అందజేస్తాం" అని ప్రకటించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ మంగళవారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడారు. దగాపడ్డ రాష్ట్రాన్ని పునర్నిర్మించడం కోసమే తెలుగుదేశం, జనసేన, బీజేపీ కలిశాయని చెప్పారు. "నేను నాలుగో సారి ముఖ్యమంత్రి అయ్యాను. ఇంతకుముందు మూడుసార్లలో ఎప్పుడూ ఇంతటి ఆర్థికపరమైన ఇబ్బందులు లేవు. రాష్ట్ర అభివృద్ధి కోసం సకాలంలో స్పందించి కేంద్రం



2లో



## త్వరలో లైఫ్ సైన్సెస్ విధానం..

### ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా క్లస్టర్లతో భారీ ఎత్తున ఉపాధి

- పెట్టుబడులకు మరింత సులభతర విధానం అమలు
- ఫార్మా, ఐటీ, డిజిటల్‌హెల్త్‌లో పవర్‌హౌసగా హైదరాబాద్
- బయో ఏషియా-2025 ప్రారంభోత్సవంలో సీఎం
- 11ఫార్మా సంస్థలతో రూ.5400 కోట్ల ఒప్పందాలు

హైదరాబాద్, : "ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్), రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) మధ్య ఫార్మా క్లస్టర్స్ అభివృద్ధి చేస్తున్నాం. వాటి ద్వారా 5 లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యం" అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. దేశంలోనే తొలిసారిగా.. త్వరలో తెలంగాణలో 'లైఫ్ సైన్సెస్ పాలసీ'ని తీసుకురానున్నట్టు ఆయన ప్రకటించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు మరింత సులభతరమైన విధానం రూపకల్పన, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారిస్తామని మంగళవారం ఇక్కడ ప్రారంభమైన 'బయో ఏషియా 2025' సదస్సులో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఈ సదస్సు మంగళవారం నగరంలోని హెచ్ఐసీసీలో ప్రారంభమైంది. సీఎం రేవంత్ ఈ సదస్సును ప్రారంభించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో పాటు ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాలకుచెందిన ప్రముఖ అంతర్జాతీయ దిగ్గజ కంపెనీల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. బయో ఏషియా సదస్సు హైదరాబాద్‌ను ప్రపంచ

- మిగతా 2వ పేజీలో



## మాది భారత్.. కాంగ్రెస్‌ది పాక్ టీం

**కేంద్రమంత్రి బండి సంజయ్**

**ఇండియా గెలవాలంటే బీజేపీకి ఓటేయాలని పిలుపు**

కరీంనగర్: 'బీజేపీ భారత జట్టు.. ఎంఐఎంతో అంటకాగే కాంగ్రెస్ పాకిస్తాన్ జట్టు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండియా గెలవాలనుకుంటే బీజేపీకి ఓటెయ్యాలి. పాకిస్తాన్ గెలవాలనుకుంటే కాంగ్రెస్‌కు ఓటెయ్యాలి. బీసీ కులగణనకు మేం వ్యతిరేకం కాదు. కానీ అందులో ముస్లింలను చేర్చడాన్ని అంగీకరించం. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటే. అందుకే ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోళ్లు, ఫార్ములా%-%ఈ రేసు కేసుల్లో అవినీతి జరిగిందని చెబుతున్నా.. సీఎం కనీసం వారికి నోటీసులైనా ఇచ్చే సాహసం చేయడం లేదు..'అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. మంగళవారం కరీంనగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. 'దూదేకుల కులాలకు రిజర్వేషన్లను మేం ఏనాడూ అభ్యంతర పెట్టలేదు. కానీ ముస్లింలందరినీ

- మిగతా 2వ పేజీలో

## మరో 15 ఏళ్లు మాదే అధికారం

మా కోసం కాదు.. రాష్ట్రం కోసం కలిసే ఉంటాం

అధికార పక్షం, ప్రతిపక్షం రెండూ మేమే

గవర్నర్ ప్రసంగిస్తుంటే గొడవ చేస్తారా?

వారు పేపర్లు విసిరినప్పుడు వివేకా హత్య గుర్తొచ్చింది

వైసీపీని భరించిన చంద్రబాబుకు హ్యాట్సాఫ్

గవర్నర్‌ను గౌరవించని పార్టీ సభలో అడుగు పెట్టకూడదు



2లో



## ఆశలు ఆవిరి!

ప్రమాద స్థలంలో 140 మీటర్ల మేర పేరుకుపోయిన శిథిలాలు

నేడు ఏడో ప్రయత్నంగా వెళ్లి బండరాళ్లు, తుక్కు తొలగించాలని నిర్ణయం

ఎన్డీఆర్ఎఫ్, ర్యాట్ హోల్ మైనర్ల బృందాలతోనే తవ్వకాలు

రంగంలో దిగనున్న ఎన్ఆర్ఎస్ఏ నిపుణులు, మరో జీఎస్ఐ బృందం

సొరంగం కూలిన ఘటనపై నివేదిక కోరిన ఎన్డీఎస్ఏ దక్షిణాది విభాగం

తమవారి క్షేమ సమాచారం కోసం కుటుంబసభ్యుల నిరీక్షణ

నేడు ప్రభుత్వం ప్రకటన చేసే అవకాశం..సర్వత్రా ఉత్కంఠ

నాగర్‌కర్నూల్: శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎల్ఎల్‌బీసీ) సొరంగం పైకప్పు కూలిన ఘటనలో గల్లంతైన 8 మంది కార్మికులు, ఉద్యోగుల క్షేమంపై ఆశలు ఆవిరవుతున్నాయి. ఆరో ప్రయత్నంలో భాగంగా మంగళవారం సొరంగంలోకి వెళ్లిన ఎన్డీఆర్ఎఫ్, ర్యాట్ హోల్ మైనర్లతో కూడిన రెస్క్యూ బృందం ఎట్టకేలకు సొరంగం చివరివరకు చేరుకుని ప్రమాద స్థలంలో విస్తృతంగా గాలించింది. పైకప్పు కూలడంతో పెద్ద మొత్తంలో కిందపడిన బండ రాళ్లు, కంకరతో నిండిపోయిన ఆ ప్రాంతంలో ఎక్కడా కార్మికుల ఉనికి కనిపించలేదు. ఈ బృందం పూర్తిగా ప్రమాద స్థలానికి చేరుకుని లోపలి నుంచి ల్యాండ్‌లైన్ ఫోన్ ద్వారా బయటకి ఈ సమాచారం అందించగానే కార్మికుల క్షేమంపై అధికారులందరూ దాదాపుగా ఆశలు వదులుకున్నారు. టన్నుల కొద్దీ బండరాళ్లు, కంకర, మట్టి, యంత్రాల

- మిగతా 2వ పేజీలో

# మరో 15 ఏళ్లు మాదే అధికారం

అమరావతి,:'సంకీర్ణ ప్రభుత్వాన్ని నడపడం ఒక సవాల్. రాష్ట్రంలో మా కూటమి ప్రభుత్వం ఏర్పడింది. చాలా మంది చాలా వ్యాఖ్యలు చేసినా ఎందుకు కలిసుంటామని చెబుతున్నామంటే.. ఇది నా గురించో, చంద్రబాబు, లోకేశ్ గురించో కాదు! మేం ప్రజల కోసం నిలబడి ఉన్నాం. కలిసి ఉండకపోతే ప్రజలకు ద్రోహం చేసినవాళ్లం అవుతాం. అందుకే మాటిస్తున్నాం. ఎన్ని ఇబ్బందులు వచ్చినా వాటిని అధిగమించి మరో 15 ఏళ్లు అధికారంలో ఉంటాం' అని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసే తీర్మానంపై మంగళవారం అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'కింద పడతాం, మీద పడతాం. అవి మా ఇంటి విషయాలు. కూటమి విషయాలు. ఒక మాట అనొచ్చు. నాకేం అభ్యంతరం లేదు. కానీ గవర్నర్‌కు గౌరవం ఇవ్వని పార్టీ.. సభలో అడుగు పెట్టకూడదు. మా కంటే మరొక సీటు అదనంగా వచ్చినా మీకు (వైసీపీకి) ప్రతిపక్ష హోదా వచ్చేది. కానీ ప్రజలు మీకా అవకాశం ఇవ్వలేదు. ఇప్పుడు మనమే అధికార పార్టీ. మనమే ప్రతిపక్ష పార్టీగా వ్యవహరించాలి. దేశానికి స్వాతంత్య్రం వచ్చాక ఇతర పార్టీ నుంచి గెలిచిన అంబేద్కర్‌ను న్యాయశాఖ మంత్రిని చేశారు. ప్రతిపక్షంలో ఉన్న శ్యామప్రసాద్ ముఖర్జీని కేబినెట్‌లో చేర్చుకున్నారు. బాబూ రాజేంద్రప్రసాద్‌తో నెహ్రూ అనేక నిర్ణయాలపై విభేదించేవారు. ఆ తర్వాత వాజపేయి, మొరార్జీ దేశాయ్, చరణ్ సింగ్.. ఇలా విభిన్న పక్షాలు ఏకమయ్యాయి. ఏపీది కూడా స్వాతంత్య్రం తర్వాతి పరిస్థితే. మా పార్టీ, కూటమి.. పాతతరం విలువలతో కూడిన రాజకీయం చేస్తాయి. స్వాతంత్య్రం సమయంలో కేంద్రంలో సెంట్రల్ రీకన్సిలియేషన్ కేబినెట్ ఏర్పడింది. ఇప్పుడు రాష్ట్రంలో ఉన్నది కూడా స్టేట్ రీకన్సిలియేషన్ కేబినెట్‌లాంటిదే. ప్రతిపక్షంగా ఉండాల్సిన వారు ముఖం చాటేస్తే అధికార, ప్రతిపక్షం రెండూ మేమే. మనందరి లక్ష్యం వికసిత్ ఆంధ్రప్రదేశ్' అని స్పష్టంచేశారు. వైసీపీకి ప్రజలే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని పవన్ అన్నారు. అది ఎవరో ఇచ్చేది కాదని, అందువల్ల ఆ పార్టీకి ఆ హోదా రాదని స్పష్టంచేశారు. ఆ హోదా కావాలంటే జర్మనీ దేశంలో అవకాశం ఉందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేలంతా ఫ్లయిట్ టికెట్లు ఇప్పిస్తామని సరదాగా వ్యాఖ్యానించారు. 'అసెంబ్లీలో జరిగే గొడవలు ఎలా ఉంటాయో నాకు తెలియదు. గతంలో ఈఎస్ఎల్ నరసింహన్ గవర్నర్‌గా ఉన్నప్పుడు కొన్ని గొడవలు చూశాను. అప్పుడు విభేదించడానికి కారణం ఉంది. ఇప్పుడు విభేదించడానికి ఏముంది? రాష్ట్ర ప్రథమ పౌరుడైన గవర్నర్ ప్రసంగిస్తుంటే ఇలాగేనా వ్యవహరించేది? మనమే నిబంధనలు ఉల్లంఘిస్తే ఇక ప్రజలకేం చెబుతాం. ఇక్కడ గొడవలకు కేసులు ఉండవు కాబట్టి మరింత బాధ్యతాయుతంగా ఉండాలి. అదే ఆయన (గవర్నర్ అబ్దుల్ నజీర్) సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్నప్పుడైతే ధైర్యం చేయగలరా? కళ్లలోకి చూడగలరా' అని నిలదీశారు. వైసీపీ ప్రభుత్వం రాజధానితో మూడు ముక్కలాట ఆడిందని.. రాష్ట్రం ఆర్థిక స్థిరత్వం కోల్పోయేలా చేసిందని పవన్ విమర్శించారు. 'కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఒకేరోజు 13,326 గ్రామ సభలు నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించాం. మూడు నెలల్లో ప్రతి గ్రామంలో రోడ్లు నిర్మించాం. వైసీపీ ఐదేళ్లలో 1,800 కిలోమీటర్ల సీసీ రోడ్లు వేస్తే, మేం ఆరు నెలల్లో 4,300 కిమీ సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాం. వాళ్ల హయాంలో 268 మినీ గోకులాలు కడితే.. మేం ఇప్పటికే 22,500 గోకులాల నిర్మాణం చేపట్టాం. గత ప్రభుత్వం రూ.వెయ్యి పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు తీసుకుంది. కూటమి ప్రభుత్వం నెల రోజుల్లోనే రూ.వెయ్యి పెంచింది. అటవీ ప్రాంతాల రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కుంకీ ఏనుగులు తీసుకొస్తున్నాం. రాష్ట్రంలో 50శాతం పచ్చదనం లక్ష్యంగా పనిచేస్తున్నాం. తాజాగా అన్నమయ్య జిల్లాలో జరిగిన ఏనుగుల దాడి ఘటనపై సమీక్షించాం. అక్కడ షార్ట్‌కట్ దారిని ఎంచుకోవడం వల్ల ఏనుగు దాడి చేసింది. అందుకే అటవీ ప్రాంతాల్లో ఉండే ప్రజలు ప్రభుత్వం నిర్దేశించిన దారుల్లోనే ప్రయాణించాలి. గత ప్రభుత్వంలో జరిగిన నిర్వాకంతో అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనాన్ని పట్టుకున్న కర్ణాటక ప్రభుత్వానికి రూ.125 కోట్ల ఆదాయం వచ్చింది. గత ప్రభుత్వం గిరిజన ప్రాంతాలను నిర్లక్ష్యం చేసింది. మేం వచ్చాక తొలిసారి గిరిజన ప్రాంతాల్లో రోడ్లు వేశాం.

## ఈ ఏడాదే అన్నదాతా సుఖీభవ

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తున్న సహకారం లేకపోతే చాలా ఇబ్బందుల్లో పడేవాళ్లం. ఒకప్పుడు కరెంటు లేని పరిస్థితి నుంచి ఇప్పుడు ఇంటిపైనే కరెంటు తయారుచేసుకునే స్థాయికి వచ్చాం. గౌరవ సభను గౌరవించే సంస్కారం లేని పార్టీ(వైసీపీ) నేడు అసెంబ్లీకి రావడం లేదు. అసెంబ్లీ అంటే గౌరవం. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఒక వేదిక. ఒక పవిత్ర దేవాలయం." అని చంద్రబాబు అన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. "41 ఏళ్ల నా రాజకీయ జీవితంలో ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీ జరగనిస్తాం.. లేదంటే వెళ్లిపోతామనే రాజకీయపార్టీని ఎన్నడూ చూడలేదు. ప్రజలు 11 సీట్లిచ్చారు. 11 గంటలకు వచ్చారు. 11 నిమిషాలున్నారు. 11:11 నిమిషాలకు వెళ్లిపోయారు. ఈ 11 నిమిషాల్లోనే స్పీకర్‌ను, గవర్నర్‌ను అవమానించారు. రాష్ట్రానికి అది చీకటి రోజు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ఎమ్మెల్యేగా గెలవలేదు. అయినాసరే అసెంబ్లీకి వస్తానంటే ఒప్పుకొంటారా? 1994లో కాంగ్రెసకు మెజారిటీ రాలేదు. అందువల్ల ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు. సంప్రదాయాలు మర్చిపో యి ప్రతిపక్ష హోదా ఇవ్వాలనడం దారుణం. అది నేనో, స్పీకరో ఇచ్చేది కాదు.. ప్రజలివ్వాలి." "ఎన్ని కష్టాలున్నా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ అమలుకు అనుక్షణం పనిచేస్తాం. సామాజిక పెన్షన్ డబ్బు ను రూ.200 నుంచి రూ.2000కు పెంచింది టీడీపీ ప్రభుత్వమే. ఆ తర్వాత రూ.3,000 నుంచి రూ.4,000 కు పెంచాం. గత ప్రభుత్వం దివ్యాంగులకు ఒక్కపైసా పెన్షన్ కూడా పెంచలేదు. మేము 8,08,570 మంది దివ్యాంగుల పెన్షన్‌ను రూ.3,000 నుంచి రూ.6,000కు పెంచాం. అనారోగ్యంతో మంచానికి పరిమితిమైన వారికి రూ.15,000 పెన్షన్ ఇస్తున్నాం. ఏటా రూ.33,000 కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం మనదే." 'కూటమి ప్రభుత్వం వచ్చీరావడంతోనే 204 క్యాంటీ న్లు ప్రారంభించాం. మేనిఫెస్టోలో చెప్పినట్టుగా దీపం పథకం ద్వారా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఈ పథకానికి రూ.2,684 కోట్ల ఖర్చవుతోంది. ఇప్పటి వరకు దీని కోసం రూ.686 కోట్లు ఖర్చు చేశాం." "అభివృద్ధి చేయాలి...సంపద సృష్టించాలి. ఆదాయం పెంచాలి..పెంచిన ఆదాయాన్ని సంక్షేమం కోసం ఖర్చు చేయాలనేదే మా అభిమ తం. టీడీపీ హయాంలో 2018-19లో 11.4 శాతం వృద్ధిరేటుతో 8.74 లక్షల కోట్ల జీఎసడీపీ నమోదైంది. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2019-20 లో 5.25 శాతంతో రూ.9.26 లక్షల కోట్ల జీఎసడీపీ నమోదైంది. ఒకవేళ వృద్ధిరేటు 11.4 శాతం కొనసాగి ఉంటే 9.71 లక్షల కోట్ల జీఎసడీపీ వచ్చి ఉండేది.

## అస్సాంలో నూతన శకం

గౌహతి: ఈశాన్య ప్రాంతంలోని పవిత్ర భూమి అస్సాంలో నూతన శకం ఆరంభమైందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. దేశ అభివృద్ధి, సౌభాగ్యంలో ఈశాన్య భారతదేశం కీలక పాత్ర పోషించిందని ఉద్ఘాటించారు. 'వికసిత్ భారత్' దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఈ లక్ష్య సాధనకు ఈశాన్య రాష్ట్రాలు పూర్తి శక్తిసామర్థ్యాలు ప్రదర్శించబోతున్నాయని పేర్కొన్నారు. అస్సాం రాజధాని గౌహతిలో మంగళవారం 'అడ్వాంటేజ్ అస్సాం 2.0' పేరిట పెట్టుబడులు, మౌలిక సదుపాయాల సదస్సును మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అస్సాంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రెండు రెట్లు వృద్ధిచెంది, రూ.6 లక్షల కోట్లకు చేరుకుందని హర్షం వ్యక్తంచేశారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం, డబుల్ ఇంజన్ వేగం వల్ల వచ్చే ఫలితాలేమిటో ప్రత్యక్షంగా చూస్తు న్నామని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా అస్థిర పరిస్థితులు నెలకొన్నప్పటకీ ఇండియా ఆర్థిక వ్యవస్థ వేగంగా పరుగులు తీస్తోందని, ఆర్థిక నిపుణులు సైతం ఈ విషయాన్ని ఏకగ్రీవంగా అంగీకరిస్తున్నారని తెలి పారు. ఈ శతాబ్దంలో రాబోయే 25 ఏళ్ల ప్రగతి కోసం సుదీర్ఘ దార్శనికతతో పని చేస్తున్నామని చెప్పారు.

## పుతిన్ నియంత కాదు: ట్రంప్

వాషింగ్టన్: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను 'నియంత' అని పిలవడానికి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిరాకరించారు. ఓవల్ ఆఫీస్‌లో జరిగిన మీడియా సమావేశంలో 'పుతిన్‌ను నియంతగా భావిస్తున్నారా' అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన పై సమాధానమిచ్చారు. తాను ఆ పదాలను అంత తేలికగా ఉపయోగించనని స్పష్టం చేశారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో భేటీ అనంతరం సోమవారం సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ తెలివిగా వ్యవహరిస్తే ఉక్రెయిన్‌లో యుద్ధం తొందరగా ముగిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. "మనం స్మార్ట్ కాకపోతే అది కొనసాగుతూనే ఉంటుంది. లేదంటే ఇది మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీస్తుంది" అని వ్యాఖ్యానించారు. శాంతి ఒప్పందంలో భాగంగా ఉక్రెయిన్ భూభాగాన్ని రష్యాకు అప్పగించాల్సి ఉంటుందా అనేది కీలక చర్చనీయాంశమైంది. దీనిపై ట్రంప్‌ను ప్రశ్నించగా.. "సంప్రదింపులు ఇప్పుడిప్పుడే మొదలవుతున్నాయి. అయితే.. రష్యా ఆక్రమించిన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడం అంత తేలికైన విషయం కాదు. అమెరికా, ఉక్రెయిన్ మధ్య ఖనిజాల ఒప్పందం ఖరారయ్యే అవకాశం ఉంది. ఈ ఒప్పందం సంతకం చేయడానికి త్వరలోనే జెలెన్స్కీ అమెరికా వస్తారని ఆశిస్తున్నా" అని ట్రంప్ పేర్కొన్నారు. ఏరోస్పేస్, వైద్య, సాంకేతిక పరిశ్రమలలో ఉపయోగించే కీలకమైన ఖనిజాలు ఉక్రెయిన్‌లో ఉన్నాయి. అయితే.. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి కీవ్‌కు అందించిన 180 బిలియన్ డాలర్ల అమెరికన్ సహాయంలో కొంత భాగాన్ని భర్తీ చేయడానికి ఖనిజాలపై ఒప్పందం కుదుర్చుకునే అవకాశం ఉంది. మరోవైపు రష్యా%-%ఉక్రెయిన్ శాంతి చర్చల అనంతరం పుతిన్‌ను కలుస్తానని ట్రంప్ తెలిపారు. శాంతి ఒప్పందానికి పుతిన్ అంగీకరిస్తారని, అతను మరింత యుద్ధాన్ని కోరుకోవడం లేదని ట్రంప్ చెప్పుకొచ్చారు. అయితే.. ఉక్రెయిన్ సార్వభౌమత్వాన్ని పణంగా పెట్టి ఏ శాంతి ఒప్పందం జరగకూడదని మాక్రాన్ స్పష్టం చేశారు.



## ఆశలు ఆవిరి!

(మొదటిపేజీ తరువాయి)

తుక్కు కిందే కార్మికులు నలిగిపోయి ఉంటారనే అనుమానాలు మరింతగా బలపడ్డాయి. అయితే కార్మికుల క్షేమంపై మంగళవారం రాత్రి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయలేదు. ఉన్నత స్థాయిలో నిర్ణయం తీసుకున్నాక బుధవారం ప్రకటన చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. చివరి వరకు వెళ్లిన తొలి బృందం ఇదే..: మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఆరో రెస్క్యూ బృందం సొరంగంలో ప్రవేశించింది. ర్యాట్ హోల్ మైనింగ్ టీం ప్రత్యేకంగా తమకు కావాల్సిన వస్తువులను సేకరించి, వెల్డింగ్ చేయించుకుని టన్నెల్‌లోకి తీసుకెళ్లింది. టన్నెల్‌లో బురద దాటేందుకు వీలుగా, టన్నెల్ సైడ్ గోడలకు రాడ్లు కొడుతూ ప్రత్యేక దారి నిర్మాణానికి కావాల్సిన సామగ్రిని వెంటబెట్టుకుని వెళ్లింది. గంటన్నర ప్రయాణించి మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో సొరంగం చివరి అంచువరకు వెళ్లిన ఆరో బృందం గాలింపులు నిర్వహించింది. సొరంగం చివరన ప్రమాద స్థలానికి చేరుకున్న తొలి రెస్క్యూ బృందం ఇదే కావడం గమనార్హం. ఎన్డీఆర్ఎఫ్, ర్యాట్ హోల్ మైనర్లు, స్నైఫర్ డాగ్స్, డ్రోన్ ఆపరేటర్లు, జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) నిపుణులతో సహా మొత్తం 35 మంది బృందంలో ఉండగా, సొరంగం చివరికి 11 మంది ర్యాట్ హోల్ మైనర్లతో పాటు నలుగురు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది మాత్రమే చేరుకుని గాలింపు చర్యల్లో పాల్గొన్నారు. ప్రమాద స్థలంలో 15%-%18 మీటర్ల ఎత్తులో 140 మీటర్ల మేర శిథిలాలు పేరుకుపోయాయి.

'కూలిపోయే ప్రమాదం ఉంది..' : అక్కడి పరిస్థితిని రెస్క్యూ టీం సభ్యులు వీడియో తీశారు. 'ఇక్కడ చాలా ప్రమాదకరంగా ఉంది.. పైకప్పునకు క్రాక్ వచ్చింది. కూలిపోయే ప్రమాదం ఉంది. ఇక్కడి నుంచి వెంటనే వెనక్కి వెళ్దాం పదండి..' అంటూ రెస్క్యూ టీం సభ్యులు వీడియోలో మాట్లాడారు. సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఈ బృందం తిరిగి బయటకు వచ్చింది. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సొరంగంలోకి వెళ్లిన ఐదో రెస్క్యూ బృందం ప్రమాద స్థలానికి 40 మీటర్ల సమీపం వరకే వెళ్లగలిగింది. ఏడో ప్రయత్నంలో భాగంగా బుధవారం ఉదయం మళ్లీ ఎన్డీఆర్ఎఫ్, ర్యాట్ హోల్ మైనర్లతో కూడిన బృందం సొరంగంలోకి వెళ్లనుంది. ప్రమాద స్థలంలో పెద్ద మొత్తంలో పేరుకుపోయిన తుక్కును గ్యాస్ కట్టర్లతో కట్ చేయడంతో పాటు కంకర, బండ రాళ్లు, మట్టిని తొలగించే ఆపరేషన్‌ను ప్రారంభించనుంది. సహాయక బృందాల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతానికి జేసీబీ యంత్రాలు వినియోగించకుండా ఎన్డీఆర్ఎఫ్, ర్యాట్ హోల్ మైనర్ల బృందాలతో తవ్వకాలు చేపట్టాలని నిర్ణయించారు. దీనికి ఎన్నిరోజుల సమయం పడుతుందో చెప్పలేమని ర్యాట్ హోల్ మైనర్ ఫిరోజ్ ఖురేషి 'సాక్షి'తో అన్నారు. మంగళవారం సొరంగంలోకి వెళ్లిన రెస్క్యూ బృందానికి టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) ఉపరితల భాగం కనిపించింది.

## మాది భారత్.. కాంగ్రెస్‌ది పాక్ టీం

(మొదటిపేజీ తరువాయి)

బీసీల్లో చేర్చి బిల్లు పంపితే ఎందుకు ఆమోదించాలి? 60 లక్షల మంది బీసీల జనాభా ఎట్లా తగ్గిందో సమాధానం చెప్పాలి. ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైకోర్టులో పిటిషన్ వేసి సీబీఐ విచారణ జరిపించాలని కోరితే అడ్వకేట్ జనరల్ ఒప్పుకోని విషయం నిజం కాదా? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రభాకర్‌రావు, శ్రవణ్ విదేశాలకు పారిపోయారు. మీరు విదేశాలకు పంపిస్తే..మేం పట్టుకురావాలా? మేం లిక్కర్ కేసులో కవితను జైల్లో వేశాం. ట్యాపింగ్ కేసులో మీకు దమ్ముంటే సీబీఐ విచారణ కోరండి. దోషులందరినీ అరెస్టు చేసి బొక్కలో వేస్తాం..'అని సంజయ్ అన్నారు. 'పేదరికం ఆధారంగా రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇస్తుంది.. ఆదాయాన్ని బట్టి కాదు. యూపీఏ పదేళ్ల పాలనలో 2.94 కోట్ల ఉద్యోగాలిస్తే, పదేళ్లలో మోదీ 17.19 కోట్ల కొలువులిచ్చారు. తెలంగాణ అభివృద్ధిలో కేంద్రం పాత్రపై చర్చకు సిద్ధమా అని సవాలు విసిరితే, తోకముడిచి పారిపోయారు. ప్రధాని మోదీని పెద్ద బీసీ, నన్ను చిన్న బీసీ అంటూ సీఎం బీసీ సమాజాన్ని అవమానించాడు. కాంగ్రెస్ అగ్రనేత అల్లుడి కోసం రూ.15 వేల కోట్ల ఖర్చయ్యే మూసీ ప్రక్షాళనను రూ.1.5 లక్షల కోట్లకు పెంచి కమీషన్లు దొబ్బాలనుకుంటే కేంద్రం ఎందుకు సహకరించాలి?..'అని కేంద్రమంత్రి ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు సహా మేనిఫెస్టో హామీలన్నీ అమలు చేశారని భావిస్తే కాంగ్రెస్ పార్టీకే ఓటెయ్యాలని, సమస్యలపై నిరంతరం పోరాడుతూ సర్కార్ మెడలు వంచేది బీజేపీ అనుకుంటే తమకు మద్దతివ్వాలని సంజయ్ కోరారు.

## త్వరలో లైఫ్ సైన్సెస్ విధానం..

(మొదటిపేజీ తరువాయి)

లైఫ్‌సైన్సెస్ రాజధానిగా మార్చిందని పేర్కొన్నారు. ఫార్మా, ఐటీ, డిజిటల్ హెల్త్ రంగాల్లో గడిచిన 25 ఏళ్లుగా హైదరాబాద్‌ను ఒక పవర్ హౌజ్‌గా నిలబెట్టిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, బయోటెక్ కంపెనీలెన్నో హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయని గుర్తుచేశారు. బయో సైన్సెసలో పరిశోధనలు, సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్న దార్శకనితతో ప్రభుత్వం ముందు నుంచి పనిచేస్తోందన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో రాష్ట్రంలో పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో త్వరలో లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీని నెలకొల్పనున్నట్టు ప్రకటించారు. దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో భారతదేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని సీఎం గుర్తుచేశారు. "రాష్ట్రంలో అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. ఇటీవల దావోసలో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదికలో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. వాటివల్ల విభిన్న రంగాలలో దాదాపు 50 వేల ఉద్యోగాలు రానున్నాయి. అలాగే, కిందటి సంవత్సరం లైఫ్ సైన్సెస్ రంగంలో రూ.40వేల కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించాం. దాదాపు 150 పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు వచ్చాయి" అని ఆయన వివరించారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో భాగంగా గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోందని, అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయని తెలిపారు. "వచ్చే పదేళ్లలో తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే కాక.. చైనా ప్లస్ వన్ (అంతర్జాతీయ కంపెనీలు తమ ఉత్పత్తిని చైనాతోపాటు మరో చోట కూడా ప్రారంభించే దిశగా చేస్తున్న యోచన) ఆలోచనలకు సరైన ప్రత్యామ్నాయ కేంద్రంగా తెలంగాణను అభివృద్ధి చేస్తున్నాం." అని వివరించారు. కాగా.. ఈ సదస్సులో భాగంగా జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డ్-2025ను సింగపూర్‌కు చెందిన ప్రిసిషన్ హెల్త్ రిసెర్చ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్యాట్రిక్ టాన్‌కు బహూకరించారు. అలాగే.. సదస్సు తొలిరోజునే 11 ఫార్మా కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం రూ.5400 కోట్ల విలువైన పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకుంది.

### 2 లక్షల ఉద్యోగాలు: మంత్రి దుద్దిళ్ల

ప్రభుత్వం త్వరలో ఏర్పాటుచేయనున్న లైఫ్ సైన్సెస్ వర్సిటీలో సైన్స్ అండ్ టెక్నాలజీలో ప్రపంచ స్థాయి నిపుణులను తయారు చేసే కోర్సులకు రూపకల్పన చేయబోతున్నట్టు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ సాధించిన ప్రగతి.. ప్రపంచపటంలో తెలంగాణను ప్రత్యేక స్థానానికి తీసుకెళ్లిందని ఆయన పేర్కొన్నారు. ఈ స్ఫూర్తితో తెలంగాణ బ్రాండ్‌ను మరింత విశ్వవ్యాప్తం చేస్తామన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణను నంబర్‌వన్‌గా మార్చడంలో జీనోమ్ వ్యాలీ పాత్ర కీలకమని కొనియాడారు. రాష్ట్రంలో ఉపాధి కల్పనలో లైఫ్ సైన్సెస్ రంగం కీలక పాత్ర పోషిస్తోందని.. ప్రత్యక్షంగా 51 వేల మందికి, పరోక్షంగా 1.5 లక్షల మందికి ఉపాధి కల్పిస్తోందని వెల్లడించారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా లైఫ్ సైన్సెస్ పరిశ్రమలకు అవసరమైన, నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. బయో ఏషియా సదస్సు ప్రారంభం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు.. ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌ల్యాండ్ రాష్ట్రానికి చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. తెలంగాణలో ఉన్న సానుకూల వాతావరణం, పెట్టుబడులకు కల్పించిన అనుకూల పరిస్థితుల గురించి సీఎం వారికి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులపై క్వీన్స్‌ల్యాండ్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. పతి వ్యక్తికీ తన శరీర తర్వాన్ని బట్టి.. ఎదుర్కొంటున్న అనారోగ్యానికి తగిన పర్సనలైజ్‌డ్ మెడిసిన్‌పై దృష్టిపెట్టాల్సిన అవసరముందని ఏకేటీ హెల్త్ సంస్థ చీఫ్ మెడికల్ అధికారి మిట్సుహిరో మరుమొటొ అన్నారు. హెచ్ఐసీసీలో మంగళవారం ప్రారంభమైన బయో ఏషియా సదస్సులో పాల్గొన్న ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. "మనిషి చేతి వేళ్లు ఒకే తీరుగా ఉండని విధంగా.. ప్రతి ఒక్కరి శరీరతత్వం వేర్వేరుగా ఉంటుంది. ఒక ఔషధం ఒకరికి మంచి ఫలితాలు ఇస్తే, అదే మందు మరొకరికి అంత ప్రయోజనం ఇవ్వకపోవచ్చు" అని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే పలుదేశాల్లో పర్సనలైజ్డ్ మెడిసిన్ వినియోగం పెరుగుతోందని.. ఇండియాలో ఇప్పుడిప్పుడే దీనిపై అవగాహన పెరుగుతోందని వివరించారు. టార్గెటెడ్ మెడికేషన్‌తో రోగి త్వరగా కోలుకుంటాడని, యాంటిబయాటిక్స్ వినియోగాన్ని తగ్గించవచ్చని మరుమొటో వివరించారు.

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
అస్త్రం
ప్రజలు
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
3
ప్రకాశం - బాపట్ల
బుధవారం 26 -2-2025

# రైవాడలో లారీ డ్రైవర్ అనుమానాస్పద మృతి

## వివాహేతర సంబంధమే కారణమంటూ మృతుడి తల్లి ఫిర్యాదు

## హత్య, సాధారణ మృతి అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని రైవాడకి చెందిన యువ లారీ డ్రైవరు వారాది రమణ (30) అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. వివాహేతర సంబంధమే అతని మృతికి కారణమని మృతుడి బంధువులు ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి ఎస్ఐ టి. మల్లేశ్వర్రావు చెప్పిన కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. వారాది రమణకు సుమారు పదేళ్ల కిందట బొబ్బిలి సమీపంలోని కొమరాడకు చెందిన కృష్ణవేణితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. లారీ డ్రైవరుగా పనిచేస్తూ మద్యానికి బానిసైన రమణ రైవాడ గ్రామానికి చెందిన వేరొక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో భార్యా భర్తల మధ్య విభేదాలు తలెత్తాయి. అనేక సార్లు పెద్దల సమక్షంలో రాజీ కుదిర్చారు. సుమారు మూడు నెలల కిందట ఇదే విషయమై వివాదం తలెత్తడంతో స్థానిక పోలీసుస్టేషన్లో మృతుడి భార్య ఫిర్యాదు చేసింది. తన భర్తలో మార్పు రాకపోవడంతో పిల్లల్ని తీసుకుని తన పుట్టింటికి రెండు నెలల కిందట వెళ్లి పోయింది. మృతుడి తల్లి చినమ్మలు కూలి పనులుచేసుకుంటూ విశాఖలో జీవనం సాగిస్తోంది. ఇంటి దగ్గర ఒంటరిగా ఉంటున్న కుమారుడితో ప్రతి రోజు ఫోనులో మాట్లాడేది. ఆదివారం నుంచి ఎన్ని సార్లు ఫోను చేసిన తన కుమారుడు ఫోను ఎత్తకపోవడంతో తన బంధువులకు ఫోను చేసి తన కుమారుడి గురించి ఆరా తీసింది. ఇంటిలో లైట్లు వేసి ఫేను తిరుగుతోందని ఎంతపిలిచినా ఎవరు పలకలేదని ఆమెకు చెప్పడంతో అనుమానం వచ్చిన చినమ్మలు మంగళవారం మధ్యాహ్నం ఇంటికి వచ్చింది. ఇంటి తలుపులు తెరిచి చూసే సరికి తన కుమారుడు రమణ మృతి చెంది ఉండటాన్ని గమనించి లబోదిబోమంటూ రోదించడంతో రమణ మృతి విషయం వెలుగు చూసింది. మృతదేహం నుంచిభరించలేని దుర్వాసన రావడంతో తన కుమారుడితో వివాహేతర సంబంధం ఉన్న వారే హతమార్చి ఉంటారంటూ మృతుడి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఆమె ఫిర్యాదు మేరకు ఎస్ఐ టి. మల్లేశ్వర్రావు, అదనపు ఎస్ఐ పి. రాములమ్మ ఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. క్లూస్ టీంని రప్పించి ఆధారాలు సేకరించారు. అనంతరం ఎస్ఐ విలేకరులతో మాట్లాడుతూ రమణ మృతికి గల కారణాలపై విచారణ చేస్తున్నామని, అతనిని ఎవరైనా హత్య చేశారా, సాధారణంగా మృతి చెందాడనే విషయం తెలియాల్సి ఉందన్నారు. ప్రస్తుతానికి అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేశానున్నారు.



## సర్వర్ సమస్య.. నిలిచిన ధరణి రిజిస్ట్రేషన్లు

**అస్త్రం ప్రతినిధి:గంగాధర :** సర్వర్లో సాంకేతిక సమస్యల కారణాలతో ధరణి సైట్ స్లోగా పనిచేయడంతో మండల తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఉదయం నుంచి రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. రిజిస్ట్రేషన్ల కోసం డాక్యుమెంట్లను సిద్ధం చేసుకుని, తహశీల్దార్ కార్యాలయంలో ఇచ్చిన దరఖాస్తుదారులు ఇబ్బందులకు గురయ్యారు.రిజిస్ట్రేషన్ల కోసం తమ డాక్యుమెంట్లను కార్యాలయంలో సమర్పించిన దరఖాస్తుదారులు, రిజిస్ట్రేషన్ కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఉదయం నుంచే సర్వర్లో సమస్యలు తలెత్తడంతో ఇప్పుడు, అప్పుడు అంటూ ఎదురుచూసినా ఎంతకూ ధరణి సర్వర్ సమస్య తీరకపోవడంతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిలిచిపోయింది. బుధవారం శివరాత్రి సెలవు ఉండడంతో రిజిస్ట్రేషన్లు కానీ వారు శు క్రవారం జరుగుతాయో లేదో అని ఆవేదనతో వెనుతిరిగారు.

## బోయినపల్లి మండల పరిధిలో 163 144 సెక్షన్ అమలు




**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 25):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఈనెల 27 తారీకు గురువారం రోజున ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ఉన్నందున బోయినిపల్లి మండల పరిధిలో 163సెక్షన్ (144 సెక్షన్) అమల్లోకి వచ్చింది కావున మండలంలో ఇద్దరు కంటే ఎక్కువ గుమి కూడి ఉండరాదని ఎలాంటి గొడవలు చేసుకోకూడదని మరియు ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లు తమ వెంట సెల్ ఫోన్ గాని మరియు అగ్గిపెట్టెలు గాని లైటర్స్ గాని ఇంకు పెన్నులు గాని ఇంకు బాటిల్స్ ,వాటర్ బాటిల్స్ తీసుకురావద్దని మరియు బోయినిపల్లి జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ చుట్టుపక్కల కూడా 163 సెక్షన్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని ఎక్కువ గుమి కూడి ఉండరాదని బోయినిపల్లి ఎస్ఐ పృథ్విదర్ గౌడ్ తెలిపినారు.

## వేకు జాము నుంచే స్వామివారి పూజా కార్యక్రమాలు



**కొయ్యురు : ఫిబ్రవరి 25 :** ఎం.మాకవరం గ్రామంలో శ్రీ విశాలాక్షి సమేత శ్రీ నాగలింగేశ్వరా స్వామివారి దేవస్థానం,తేది 26 బుధవారం అనగా మహాశివరాత్రి సందర్బంగా ఉదయం 05:00గం స్వామి వారి విశేష పూజా కార్యక్రమాలు, అభిషేకాలు, అర్చనలు, జరుగును, మధ్యాహ్నం 12:00నుండి భారీగా అన్నసమారాధన జరుగును,రాత్రి 08:00గం నుండి స్వామివారికి మహాన్యాసక రుద్రాభిషేకం, 11:00గం లకు లింగోద్భావం జరుగును, కావున భక్తులు అందరు స్వామివారి పూజాకార్యక్రమాలలో పాల్గొవాలని కొరుతున్నాము. అలాగే బుధవారం శివాలయం గుడి వద్ద బాదాం. సత్తిబాబు ఆర్థిక సహాయం తో అన్నా దాన కార్యక్రమం పెట్టడం జరుగుతుంది.ఈ ఒక్క కార్యక్రమం లో భక్తులందరూ వచ్చి ప్రసాదాన్ని స్వీకరిస్తారాని ఎం. మాకవరం ఆలయాకమిటి సభ్యులు కోరుతున్నారు.



## దేవరాపల్లిలో ఉచితంగా చికెన్, ఎగ్ వంటకాలు పంపిణీ

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని ఆటో స్టాండ్ వద్ద వెంకోబా (వి ఎస్ ఎల్) కంపెనీ నిర్వహించిన ఉచిత చికెన్, ఎగ్ వంటకాల పంపిణీ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మేళాలో భాగంగా నోరూరించే చికెన్, ఎగ్ వంటకాలను ఉచితంగా పంపిణీ చేశారు. మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బర్డ్ ఫ్లూ వదంతుల నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.70లీ సి కంటే ఎక్కువ వేడిలో చికెన్, గుడ్లు వండుకొని తినడం మంచిదని, చికెన్, గుడ్లు తినడం సురక్షితమని అవగాహన కల్పించారు.

## వైభవంగా మరిడిమాంబ తీర్థం మహోత్సవం

### అమ్మవారిని దర్శించుకున్న బండారు అప్పలనాయుడు




దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :: మండలంలోని తామరబ్బ పంచాయతీ శివారు కొత్తబొడ్డపాడు, ముకుందపురం గ్రామంలో శ్రీ మరిడిమాంబ తీర్థ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారిని మాజీ మంత్రి, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కుమారుడు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలు, మహిళ కోలాటాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, అనకాపల్లి పార్లమెంటు ఉపాధ్యక్షులు చల్లా నానాజీ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మొసలి పైడిరాజు, టీడీపీ సీనియర్ నాయకులు మొసలి తమ్మయ్య, ఎంపీపీ స్కూల్ చైర్మన్ నాయుడు, ముక్కు ఈశ్వరరావు, జడ్డేటి రాము, కథరాజు ప్రసాద్, కోటి,తారువ గ్రామశాఖ అధ్యక్షులు రెడ్డి సురేష్, బాబురావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎర్రటి ఎండలో విద్యార్థుల నిరీక్షణ...!

**అస్త్రం ప్రతినిధి:మానకొండూర్::** ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాలతోఆటలాడుతున్నారు.అసలే వేసవి కాలం ఆపై ఎండలు ముదిరిమండిపోతున్నాయి.విద్యార్థులను ఎండలో 2 గంటల పాటు నిలబెట్టారు.పాఠశాలలో మంగళవారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనకు జిల్లా కలెక్టర్,అడిషనల్ కలెక్టర్,డిఈఓలు అతిథులుగా వస్తున్నారని పాఠశాలకు చెందిన విద్యార్థులను గేటు వద్ద ఉంచారు. విద్యార్థులు బ్యాండ్ మేళంతో అతిథుల రాక కోసం పాఠశాల గేటు వద్ద ఎర్రటి ఎండలో సుమారు రెండు గంటలు పడిగాపులు కాసారు.అయినా అతిథులు రాలేదు.కలెక్టర్ పర్యటన అనివార్య కారణాలతో రద్దు అయినట్లు అధికారుల ద్వారా తెలిసింది.చివరికి తహసీల్దార్,ఎంపిడిఓ,ఎంఈఓ రావడంతో విద్యార్థులు వారికి బ్యాండ్ మేళంతో స్వాగతం పలికి పాఠశాలలోకి తీసుకెళ్లారు.కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులచే వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు.విద్యార్థులు ఎండలో ఉండి చివరికి నిలబడే ఓపిక లేక పక్కన కూర్చుండిపోయారు.విద్యార్థులను ఎండలో నిలబెట్టడంతో ఉపాధ్యాయులపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మాజీ మంత్రిని కలిసిన ఎంపీ పురందేశ్వరి



**కొవ్వూరు పట్టణం అస్త్రం ప్రతినిధి :-** బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తూర్పుగోదావరి బిజెపి అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర తో కలిసి తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి కె ఎస్ జవహర్ ను మంగళవారం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఎన్నికలు విజయం పై చర్చలు జరిపారు. అనంతరం విలేకరులు కొవ్వూరు పట్టణంలో రైల్వే హాల్ట్ , బైపాస్ బస్సుల సర్వీసు సమస్యలపై ప్రస్తావించగా తొందర్లోనే పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పరిమిరాధ,కొవ్వూరు పట్టణ అధ్యక్షులు సలాది సందీప్ కుమార్, రూరల్ బిజెపి అధ్యక్షురాలు దేగల సునీత, రాష్ట్ర బిజెపి మహిళ మోర్చా అధ్యక్షురాలు విజయ వాణి భారీ ఎత్తున బిజెపి కార్యకర్తలుపాల్గొన్నారు.

## రోడ్డు కోసం 5కిలోమీటర్లు పాదయాత్ర

### 2పంచాయతీలు,6గ్రామాల గిరిజనులు డిమాండ్.



**అనంతగిరి, పీబ్రవరి 15,అస్త్రం ప్రతినిధి:** అల్లూరి జిల్లా, అనంతగిరి మండలం పరిధిలో గల రొంపెల్లి, ఎన్ ఆర్ పురం పంచాయతీ పరిధిలో బూరిగ,చినుకొనిల, బొంగిజ,సిముడివలస, రాయపాడు,పెద్దవలస ఆదివాసి గిరిజనులు 700 మంది కొండ దొర తెగకు చెందిన గిరిజనులు కొండ శిఖరం పై జీవనం సాగిస్తూ ఉన్నారు. ఎన్ఆర్ పురం నుండి బూరిగ వరకు ఎనిమిది కిలోమీటర్లు 2022 సంవత్సరంలో రోడ్డు నిర్మాణం చేశారు. నాలుగు కల్వర్టులో నిర్మాణం చేశారు. మిగిలిన కల్వర్ట్స్ అసంపూర్తిగా వదిలేశారు. దీంతో రోడ్డు భారీ వర్షాలకు కొట్టుకుపోయింది. రోడ్డు లేకపోవడంతో జిసిసి వ్యాను కూడా మా గ్రామానికి రాకపోవడంతో రేషన్ బియ్యం తీసుకొని రావాలంటే 6 కిలోమీటర్లు బొడ్డవలస గ్రామం వరకు వెళ్ళవలసి వస్తుందన్నారు, 108 మా గ్రామాలకు రావడం లేదని,తల్లి పిల్ల ఎక్స్ప్రెస్ వాహనం కూడా మా గ్రామానికి రావడం లేదని వాపోయారు,కోటపర్తి సరోజ (19) గత నాలుగు రోజుల క్రితం మైదాన ప్రాంతంమైన ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్లో పాప జన్మించింది. పాపను తల్లి, పిల్ల వాహనం బొడ్డవలస వరకు వచ్చి అక్కడ దింపేశారు. మా గ్రామం వరకు రెండంటే రోడ్డు బాగోలేదని వెనక్కి వెళ్ళిపోయారు. దీంతో దిక్కుతోచని స్థితిలో సరోజ తన బిడ్డను చేతిలో పట్టుకొని రాత్రి 9 గంటల వరకు నటక ప్రయాణం సాగించారు. రికార్డులో మాత్రం రోడ్లు కనిపిస్తున్నాయని, వర్షాలకు రోడ్లన్నీ పాడైపోయాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా మా గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఏడు గ్రామాల ప్రజలు ఐదు కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూరిగ గ్రామానికి చెందిన సోముల అప్పలరాజు 10వ వార్డ్ సభ్యుడు,రొంపిల్లి,చిన్నకోనే ల గ్రామానికి చెందిన వనపర్తి సింహాచలం,సిమ్మిడివలస, రాయపాడు గ్రామానికి చెందిన గాలిపత్తి రంగయ్య, సెంపి కొండయ్య,బండాం రామయ్య,కోటపర్తి తదితరులు పాల్గొన్నారు.

## పది రోజుల్లో పెళ్లి మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య



**అస్త్రం ప్రతినిధి:**కోహెడ మండలం వరుకొలు గ్రామానికిచెందిన మామిడాల అనూష (కీర్తి) 28 మహిళా కానిస్టేబుల్ యాదాద్రి జిల్లాలో విధులు నిర్వహిస్తూ బలవన్మరణానికి పాల్పడింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మామిడాల లక్ష్మయ్య గౌడ్ చిన్న కూతురు అనూష, అన్న, చెల్లెళ్లకు ఒకేసారి ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది. కిరణ్ హైదరాబాదులో సివిల్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తుండగా, అనూష భువనగిరిలో ఏఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ భువనగిరిలో నివాసం ఉంటున్నారు. తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అనూషకు ఈ మధ్యనే పెళ్లి నిశ్చయం జరిగింది. వచ్చే నెల 6న పెళ్లి జరగాల్సి ఉండగా ఇంతలోనే ఈ అఘాయిత్యం జరిగిందని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా ఈ ఘటనకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

4

సామాన్యుడి ఆయుధం

T/AP/2024/0304/1072/41

ప్రజల అస్త్రం

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

పేజీలు : 8

ప్రకాశం - బాపట్ల

బుధవారం 26 -2-2025

# ముగిసిన "జ్ఞానజ్యోతి" శిక్షణ కార్యక్రమం





## 'జ్ఞానజ్యోతి'తో చిన్నారుల సమగ్రాభివృద్ధి.

## మండల విద్యాశాఖ అధికారి బాలాజీ.

**అనంతగిరి, ఫిబ్రవరి 25(అస్త్రం ప్రతినిధి):** అనంతగిరి మండలంలోని ప్రీ ప్రైమరీ స్థాయి(ఐదేళ్ల లోపు) చిన్నారుల సమగ్రాభివృద్ధికి జ్ఞానజ్యోతి శిక్షణా తరగతులు దోహదపడతాయని మండల విద్యాశాఖ అధికారి బాలాజీ, ఏటిడబ్ల్యూఓ, కే. వెంకట రమణ అన్నారు. ఈ మేరకు మండలంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల(1)లో గత ఆరు రోజులుగా అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. జ్ఞానజ్యోతి శిక్షణ తరగతులలో 5వ రోజు(సోమవారం) గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి టీచర్లను ప్రీ ప్రైమరీ స్థాయి విద్యను పూర్తి చేసుకున్న చిన్నారులగా భావించి, స్నాతకోత్సవ పట్టాలను అందజేశారు. రిసోర్స్ పర్సన్స్ ద్వారా మండలంలో గల 120 అంగన్వాడి కార్యకర్తలకు పూర్వ ప్రాథమిక విద్యార్థుల శారీరక, మానసిక, మేధోభివృద్ధి, సామాజిక-భావోద్వేగ, సాంఘిక అభివృద్ధి ఏ విధంగా సాధించవచ్చు అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఆంగ్ల పద్యాలు చిన్నారులతో మమేకమై, యాక్షన్ తో కూడిన బోధన ఏ విధంగా చేయాలి అనే అంశాలపై నిర్వహించిన డెమోలో అంగన్వాడి టీచర్లు అద్భుతమైన టీచింగ్ అనుకరణను ప్రదర్శించారు. పిల్లలు ఆట పాటలతో సులువుగా నేర్చుకుంటారనే ఉద్దేశంతో బొమ్మలు, సంజ్ఞల ద్వారా చిన్నారులకు ఎలా వివరించాలో తెలియజేశారు. సరదాగా ఆడుకుంటూనే, కొత్త అంశాలు ఎలా బోధించాలో అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో భాగంగా సిడిపిఓ,సంతోషి కుమారి,అదనపు సిడిపిఓ అచ్యుతాంబ మాట్లాడుతూ.. నూతన విద్యా విధానం అమలులో భాగంగా బోధనా తీరుపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించేందుకు 'జ్ఞానజ్యోతి' పేరిట దశలవారీగా 120 రోజుల పాటు వివిధ అంశాలపై తర్ఫీదు ఇచ్చేలా కార్యక్రమాలను రూపొందించి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మొదటి విడత (6రోజుల శిక్షణ మంగళవారంతో ముగిసిందన్నారు ఈ శిక్షణలో అంగన్వాడి సూపర్వైజర్లు శాంతిప్రియ, సత్యవతి, గాయత్రి, రామాయమ్మ,బిబి రాణి,జాన్సీ, లక్ష్మి లావణ్య అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## పలు పాఠశాలలో విద్యార్థుల ఫేర్ వెల్ డే కార్యక్రమాలు

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని దేవరాపల్లి, ముసిడిపల్లి, ఏ కొత్తపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ (వీడ్కోలు) సమావేశాలు ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలలో మంగళవారం జరిగిన ఈ సమావేశాలలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పది తర్వాత ఉన్నత చదువులు చదివి భవిష్యత్తుకు బాటలు వేయాలని విద్యార్థులకు సూచించారు. కాలం చాలా విలువైనదని, గడిచిన కాలం తిరిగి రాదన్నారు. త్వరలో జరగనున్న పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలు ప్రదర్శించారు. పది విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ తోటి విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు బి. పడాల్ దాస్, వి. ఉషారాణి, ఏ. కొత్తపల్లి ప్రిన్సిపాల్ వై. స్వర్ణలత, ఉపాధ్యాయులు పెద్దాడ వెంకటరమణ, ఎల్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గోష్పాద క్షేత్రంల స్నానం ఘాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



కొవ్వూరు పట్టణం అస్త్రం ప్రతినిధి:- మహాశివరాత్రి సందర్భంగా గోష్పాద క్షేత్రంలో గోదావరి స్నానలు ఆచరించే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాటులను కూటమి నాయకులతో కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పరిశీలించారు.స్నానల ఘట్లను ఆలయాలను సందర్శించి పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా విలేకరులతో శాసనసభ్యులు మాట్లాడుతూ అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ భక్తులు ఎక్కడపడితే అక్కడ గోదావరి స్నానాలు చేయవద్దని అధికారులు ఏర్పాటు చేసిన స్నానాల ఘట్టాల దగ్గర మాత్రమే స్నానాలు ఆచరించాలని అనేక స్వచ్ఛంద సంస్థలు అన్నదాన కార్యక్రమం జరిపిస్తున్నాయని భక్తులందరూ ప్రయాణాలు జాగ్రత్తగా చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పరిశీలకులు గొర్రెలు శ్రీధర్, మున్సిపల్ మాజీ చైర్మన్ సురపనేని చిన్ని, పుర పాలక సంఘ కౌన్సిలర్ పిల్లలమర్రి మురళీకృష్ణ, పెనుమాక జయరాజు కొవ్వూరు పురపాలక కమిషనర్ టి నాగేంద్ర రూరల్ ఎస్సై శ్రీహరి ఇరిగేషన్ సిబ్బందిపాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అల్లూరి జిల్లా,మారేడుమిల్లి, అస్త్రం ప్రతినిధి :** మారేడుమిల్లి మండల ప్రెస్క్లబ్ నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రంలోని మారేడుమిల్లి స్థానిక వనవిహారి అతిథి గృహంలో మంగళవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా బి వి గంగాధర్ రావు ,ఉపాధ్యక్షుడిగా బి రమణ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఐ ఎన్ ఆనంద్ బాబు , ఉప కార్యదర్శిగా ఎమ్సత్యనారాయణ,కోశాధికారిగా వి.రాజన్న దొర,కార్యవర్గ సభ్యులుగా కె శ్రీనివాస్, కె వెంకటేశ్వరరావు,ఎమ్ శివ ప్రసాద్,కోర అజిత్,ఎస్కె ఖాదర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పలు అంశాలను చర్చించారు. అందులో ప్రతి ప్రభుత్వ కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రకటనలు అందించాలన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే కార్యక్రమాల వివరాలు అన్ని పత్రికలకు సమాచారం అందించాలన్నారు. ప్రతి జర్నలిస్ట్ ఇన్వెస్టిగేషన్ జర్నలిజం చేయాలనీ సూచించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను పలువురు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.






## నేడు దేముళ్లమ్మ, నాగంపేట పేరంటాలు తీర్థ మహోత్సవాలు

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండల కేంద్రమైన దేవరాపల్లికి సమీపంలోని ఒడ్డు చింతల కల్లాల వద్ద శ్రీ దేముళ్ళమ్మ పేరంటాలు, తగరంపూడి కల్లాల వద్ద నాగంపేట పేరంటాల తీర్థ మహోత్సవాలు (నేడు ) బుధవారం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో పాటు ప్రత్యేక పూజలు జరుగుతాయి అన్నారు. దేముళ్ళమ్మ పేరంటాల ఉదయం 9 గంటల నుండి జిల్లాస్థాయి ఎడ్ల పరుగుల ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు రూ. 16 వేలు, రూ. 13 వేలు, రూ. 10 వేలు, రూ. 8 వేలు, రూ. 6 వేలు, రూ. 5 వేలు, రూ. 4 వేలు, రూ. 3500లు, రూ. 3 వేలు, రూ. 2500 లు, 2000 రూపాయలు చొప్పున బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యఅతిథిగా మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హాజరై ఎడ్లబళ్ల విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. రాత్రికి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన..ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్







అస్త్రం ప్రతినిధి:కరీంనగర్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ బాక్సుల రిసీవింగ్ సెంటర్ ను, స్ట్రాంగ్ రూమును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 15 జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులు ఇక్కడికి చేరుతున్నందున అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఇతరులను అనుమతించరాదని అధికారులను ఆదేశించారు. వివిధ జిల్లాల నుండి వస్తున్న పోలింగ్ సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వీలైనన్ని ఎక్కువ టేబుళ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. మరిన్ని విద్యుత్ లైట్లు అమర్చాలని సూచించారు. పోలింగ్ సంబంధించిన ఫారాలను స్వీకరించేందుకు ప్రత్యేక టేబుల్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మీ కిరణ్, ఆర్డిఓ మహేశ్వర్, తహసిల్దార్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రావణి ఆధ్వర్యంలో మహిళ కబడ్డీపోటీలు

**కబడ్డీ పోటీలను ప్రారంభించిన జనసేన పార్టీ అధికార ప్రతినిధి రజిని**

**(పొదిలి అస్త్రంన్యూస్ ):** పొదిలిలో శివరాత్రి పర్వదిన సందర్భంగా జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మహిళ కబడ్డీ పోటీలను రాష్ట్ర జనసేన పార్టీ అధికార ప్రతినిధి కన్నా రజని రిబ్బన్ కట్ చేసి మంగళవారం ప్రారంబించారు. ముందుగా ప్రకాశం మరియు గుంటూరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికీ ఆమే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ ప్రతి ఒక్క క్రీడాకారుడు ఓటమి గెలుపులను సమానంగా చూడాలన్నారు. క్రీడలను ప్రోత్సహిస్తున్న శ్రావణి వెంకటే శ్వర్లను ఆమే అభినందించారు. కబడ్డీపోటీలను తిలకించేందుకు చుట్టుప్రక్కల గ్రామాలవారు తరలి వచ్చారు

## శివనామస్మరణకు టైమ్ అయ్యింది

- పొదిలిలో శివరాత్రి ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు
- ఎస్సై వేమన ఆధ్వర్యంలో భారీబందోబస్త్
- శ్రావణి ఆధ్వర్యంలో సందడిచేయనున్న జబర్దస్త్ టీం



**(పొదిలి అస్త్రంన్యూస్ ):** శివనామస్మరణతో బుధువారం శివాలయాలు మారు మోగనున్నాయి. బుధువారం తెల్లవారుజామునుండే భక్తులు శివాలయాలలకు కివ్యూ కట్టనున్నారు. దక్షణ భారతదేశంలో పొదిలి శివాలయానికి ఒక ప్రత్యేకత ఉందని ఇక్కడి పూజారులు చెబుతున్నారు. శివరాత్రి రోజు రాత్రికీ జాగారంచేస్తే భక్తులకు మంచిజరుగుతుందని భక్తులు విశ్వాశిస్తున్నారు.బుధువారంరాత్రికీ జబర్దస్త్ టీమ్ పొదిలిలో సందడి చేయనుంది. మరుసటిరోజు గురువారం అంగరంగవైభవంగా రదోత్సవం జరుగుతుందటంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ఎస్సై వేమన ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటుచేస్తున్నారు.శివాలయంలో సీసీ కెమెరాలను మరియు దేవస్థానం పరిసర ప్రాంతాలను కార్యనిర్వాహణాధికారి నర్రా నారాయణరెడ్డి,ఎస్సై వేమన, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసలు పరిశీలించారు

## నియోజకవర్గ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు : ఏపీ మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య



**కొండపి అస్త్రంన్యూస్:** నియోజకవర్గ ప్రజలకు ఏపీ మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌ% శివరాత్రి పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక భావనతో ఉపవాసం ఉండి పవిత్రంగా జరుపుకుంటారన్నారు . పరమేశ్వరుని అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని సత్య ఆకాంక్షించారు. శివ పార్వతుల కళ్యాణం లోక కళ్యాణమని, ఉపవాసాలు, రాత్రిపూట జాగారాలతో ఆ పరమ శివుడిని పూజిస్తే ప్రజలందరికీ మంచి జరుగుతుందని తెలిపారు. తెలుగు ప్రజలతో పాటు దేశమంతా జరుపుకునే అతి ముఖ్యమైన పండుగలలో మహా శివరాత్రి ఒకటి అని, హరహర మహాదేవ.. శంభోశంకర అంటూ భక్తుల నినాదాలతో దేవాలయాలు మార్మోగుతూ ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందన్నారు. శివపార్వతుల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు సత్య తెలిపారు.

సామాన్యుడి ఆయుధం
5
అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
మన్యం | శ్రీకాకుళం
విజయనగరం
బుధవారం 26 -2-2025

# నియోజకవర్గ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు : ఉగ్ర నరసింహారెడ్డి

## మహాశివరాత్రి పండుగ ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని : శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి

## నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి : శాసన సభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి

**కనిగిరి : అస్త్రం న్యూస్:** నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌ% శివరాత్రి పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక భావనతో ఉపవాసం ఉండి పవిత్రంగా జరుపుకుంటారన్నారు . పరమేశ్వరుని అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని సత్య ఆకాంక్షించారు. శివ పార్వతుల కళ్యాణం లోక కళ్యాణమని, ఉపవాసాలు, రాత్రిపూట జాగారాలతో ఆ పరమ శివుడిని పూజిస్తే ప్రజలందరికీ మంచి జరుగుతుందని తెలిపారు. తెలుగు ప్రజలతో పాటు దేశమంతా జరుపుకునే అతి ముఖ్యమైన పండుగలలో మహా శివరాత్రి ఒకటి అని, హరహర మహాదేవ.. శంభోశంకర అంటూ భక్తుల నినాదాలతో దేవాలయాలు మార్మోగుతూ ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందన్నారు. శివపార్వతుల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు శాసనసభ్యులు డాక్టర్ ముకునరసింహారెడ్డి తెలిపారు.



# లేబర్ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోండి

**18 సంవత్సరాల నుండి 55 స్త్రీ పురుషులకు వర్తింపు.**

**తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబం పథకానికి అర్హులు.**

**అరుకు నియోజకవర్గ బిజెపి పార్టీ కన్వీనర్ శెట్టి రాజు.**



**అనంతగిరి,ఫిబ్రవరి 25, అస్త్రం ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అరకు నియోజకవర్గం బిజెపి పార్టీ కన్వినర్ శెట్టి రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులు తప్ప, కూలీలతోపాటు అందరూ లేబర్ ఇన్సూరెన్స్ దరఖాస్తు చేసుకోవడానికి అర్హులే అని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలోకి చాలామంది కార్మికులు మాత్రమే చేరవచ్చు అని అనుకుంటారు కానీ అది కానే కాదు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులు అని వారన్నారు. లేబర్ ఇన్సూరెన్స్ చేసుకోవడానికి ఏడాదికి 22 రూపాయలు మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని, అలాగే ఐదు సంవత్సరాలకు గాను ఒకేసారి కేవలం 110 రూపాయలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని వారు తెలిపారు. లేబర్ ఇన్సూరెన్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి.తెలియని వారికి తెలిపే విధంగా అందరూ సహకరించాలని లేబర్ ఇన్సూరెన్స్ కు దరఖాస్తు చేసుకోవడానికి 18 సంవత్సరాల నుండి 55 స్త్రీ పురుషులకు వర్తిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులకు తప్ప ఎలాంటి కూలీలైన ఇతరులైన లేబర్ ఇన్సూరెన్స్ కు అర్హులవుతారు. రేషన్ కార్డు ఆధార్ కార్డు జిరాక్స్ జత చేసి మీ ప్రాంతంలోని బ్యాంకులో చలానా రసీదు లను జత చేసి లేబర్ ఇన్సూరెన్స్ కార్యాలయంలో అందజేయాలని వారు తెలిపారు. ఈ లేబర్ ఇన్సూరెన్స్ కు దరఖాస్తు చేసిన పాలసీదారు సహజ మరణం పొందితే రూ.1,30,000/- వేల ఇన్సూరెన్స్ వర్తిస్తుందని వారు తెలిపారు. అలాగే ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.600,000/- లక్షల అలాగే మరణించిన వారి ఇంట్లో ఆడపిల్లలు ఉంటే ఒక్కొక్కరికి వివాహన జరనగా 30,000/-రూపాయలు లేబర్ ఇన్సూరెన్స్ సంస్థ అందజేస్తుందని వారన్నారు. ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు 30,000/-వేల రూపాయల చొప్పున వచ్చే అవకాశం ఉంటుందని వారు అన్నారు. ఒక సంవత్సరం పాలసీ పొందిన తర్వాత లబ్ధిదారునికి ప్రమాదం జరిగి 50 శాతం వికలాంగులుగా వుంటే 2,50,000/- వేల రూపాయలు అదే 100% వికలాంగుడిగా ఉంటే 5 లక్షల పరిహారం పొందే అవకాశం ఉంటుందని వారన్నారు. ఈ లేబర్ ఇన్సూరెన్స్ ఒక్కసారి 110 రూపాయలు చెల్లిస్తే ఐదు సంవత్సరాల వరకు చెల్లించిన అక్కర్లేదు. అంటే మీరు సంవత్సరానికి 22 అన్నమాట వెంటనే మీరు మీ కుటుంబ సభ్యులు స్నేహితులు బంధువులు అందర్నీ చేర్పించాలని వారు కోరారు. ఇలాంటి ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి అత్యంత అవసరమైనవి కావున వెంటనే మీ మండలంలోని కార్మిక అధికారి లేబర్ అధికారి ఎంపీడీవో/ ఎమ్మార్వో లను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.



## పేరా బత్తుల రాజశేఖర్ విజయానికి కృషి చేస్తున్నాం

**కొవ్వూరు పట్టణం అస్త్రం ప్రతినిధి :-** ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ తో ముందుకు వెళుతున్నారని, రాష్ట్రాభివృద్ధి ఆయనతోనే సాధ్యమని ఎంఆర్పీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బి. సంజయ్ అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కొవ్వూరు వచ్చిన ఆయన టిడిపి పార్లమెంటరీ కార్యాలయం లో విలేకర్ల తో మాట్లాడుతూ ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాభత్తుల రాజశేఖరం విజయానికి కృషి చేస్తున్నామన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ మాట్లాడుతూ హత్యలు, హత్యకాండలు, వివాదాలతో గత 5 ఏళ్లలో జగన్ రాష్ట్రాన్ని ఎంతో నాశనం చేశారన్నారు. రాష్ట్రం గాడిన పడాలంటే, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ఎంఆర్పీఎస్ఎస్ సభ్యులు బి. శ్రీ దత్తు, కోడమంచిలి సూర్య, సొంగ ప్రసాద్, నికోలస్ రాజు, బి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## రైతుల ఖాతాల్లో 19వ విడత పీఎం కిషన్ నిధులు జమ



**అస్త్రం జీ కే వీధి ప్రతినిధి:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదగా (19వ) విడత పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన సందర్భంగా జీ కే వీధి మండల బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దేశంలో సుమారు 9.8 కోట్ల మంది రైతుల ఖాతాల్లో 2000 రూపాయలు చొప్పున మొత్తం 22 వేల కోట్లు రైతుల యొక్క బ్యాంక్ ఖాతాలో జమ. పెట్టుబడి సహాయానికి ప్రతి రైతుకు 2000 రూపాయలు ఇచ్చినందుకు గూడెం కొత్తవీధి మండలం మండల బిజెపి టీం ధన్యవాదాలు తెలిపారు. మండలంలో ఉన్న అన్నదాతలందరూ సద్వినియోగం చేసుకోవాలని గూడెం కొత్తవీధి మండల అధ్యక్షులు, కాకూరు శేఖర్ అన్నారు. అలాగే అన్నదాతల సంక్షేమానికి తమ ప్రభుత్వం నరేంద్ర మోడీని కట్టుబడి ఉందని . ఏ రైతుకు అన్యాయం చేయబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో భౌడు సతీష్ దొర, రామ్ కిరణ్, లక్ష్మణ, వంతల మోహన్ రావు, లకే రాము, లకే ప్రసాద్ పాల్గొన్నారు.

## పెద్ద మౌలాలి భౌతిక కాయానికి నివాళులర్పించి దద్దాల



**(కనిగిరి అస్త్రంన్యూస్ ):** సీయస్ పురం మండలం ఉప్పలపాడు పంచాయతీకి చెందిన షేక్ పెద్ద మౌలాలి అనారోగ్యం కారణంగా మరణించారు.విషయం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో సియస్ పురం వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి,సర్పంచ్ ప్రవీణ్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,భైరవకోన మాజీ ట్రస్ట్ చైర్మన్ సిద్దు వెంకటరెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం,పాలగుళ్ల రత్నారెడ్డి, పాలగుళ్ల నామాలరెడ్డి,జాన్సన్,షేక్ నాయబ్ రసూల్,మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను, ఈర్ల శ్రీను, మోటు, కంటూ కేశవ తదితరులు పాల్గొన్నారు.



## గోష్పద క్షేత్రంల స్నానం ఘాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

కొవ్వూరు పట్టణం అస్త్రం ప్రతినిధి:- మహాశివరాత్రి సందర్భంగా గోష్పద క్షేత్రంలో గోదావరి స్నానలు ఆచరించే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాటులను కూటమి నాయకులతో కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పరిశీలించారు.స్నానల ఘట్లను ఆలయాలను సందర్శించి పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా విలేకరులతో శాసనసభ్యులు మాట్లాడుతూ అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ భక్తులు ఎక్కడపడితే అక్కడ గోదావరి స్నానాలు చేయవద్దని అధికారులు ఏర్పాటు చేసిన స్నానాల ఘట్టాల దగ్గర మాత్రమే స్నానాలు ఆచరించాలని అనేక స్వచ్ఛంద సంస్థలు అన్నదాన కార్యక్రమం జరిపిస్తున్నాయని భక్తులందరూ ప్రయాణాలు జాగ్రత్తగా చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పరిశీలకులు గొర్రెలు శ్రీధర్, మున్సిపల్ మాజీ చైర్మన్ సురపనేని చిన్ని, పుర పాలక సంఘ కౌన్సిలర్ పిల్లలమర్రి మురళీకృష్ణ, పెనుమాక జయరాజు కొవ్వూరు పురపాలక కమిషనర్ టి నాగేంద్ర రూరల్ ఎస్సై శ్రీహరి ఇరిగేషన్ సిబ్బందిపాల్గొన్నారు.

## పది, ఇంటర్ విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులకు పది, ఇంటర్ పరీక్షలకు అవసరమైన పరీక్ష మెటీరియల్ ను దేవరాపల్లికి చెందిన వరదపురెడ్డి కౌశిక్ నాయుడు, హేమచంద్ర, చందర్రావు, గౌరీ దంపతులు అందజేశారు. రానున్న పది, ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్న 98 మంది విద్యార్థులకు దాతలు పరీక్ష మెటీరియల్ ను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ పది, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి విద్యాలయానికి, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కె. వి రమణ, మండల అధ్యక్షులు కొరుపోలు శ్రీను, గంగవంశం సంతోష్, సత్య సాయి సేవా సమితి సభ్యులు సిహెచ్. రవిశంకర్, కోరుకొండ పెంటారావు, విద్యాలయం ప్రత్యేక అధికారి సిహెచ్. భువనమాధురి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లాలో ఏనుగుల మంద బీభత్సం...!!





**రాజంపేట అస్త్రం ఫిబ్రవరి 25:** గుండాలకోనకు నడుచుకొంటూ వెళ్లే భక్తులపై ఏనుగుల మంద దాడి.ఏనుగుల దాడిలో నలుగురు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు.వై కోట నుండి గుండాలకోనకు వెళ్లే దారిలో జమాయాల గడ్డ సమీపంలో ఘటన.రేపు మహా శివరాత్రి సందర్భంగా గుండాల కోనకు భక్తులు నడుచు కొంటూ వెళ్లే సమయంలో ఏనుగుల మంద దాడి.మృతులు : 1)వంకాయల దినేష్, ఉర్లగట్టు పోడు అరుంధతి వాడ.2) తుపాకుల మణమ్మ, కే బుడుగుంట పల్లి పంచాయతీ కన్నిగుంట గ్రామం, S t.3) తిరుపతి చంగల్ రాయుడు, కే బుడుగుంట పల్లి పంచాయతీ, కన్నగుంట గ్రామం S T పోలీసులు గుర్తింపు.

## పలు పాఠశాలలో విద్యార్థుల ఫేర్ వెల్ డే కార్యక్రమాలు




**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని దేవరాపల్లి, ముసిడిపల్లి, ఏ కొత్తపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ (వీడ్కోలు) సమావేశాలు ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలలో మంగళవారం జరిగిన ఈ సమావేశాలలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పది తర్వాత ఉన్నత చదువులు చదివి భవిష్యత్తుకు బాటలు వేయాలని విద్యార్థులకు సూచించారు. కాలం చాలా విలువైనదని, గడిచిన కాలం తిరిగి రాదన్నారు. త్వరలో జరగనున్న పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలు ప్రదర్శించారు. పది విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ తోటి విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు బి. పడాల్ దాస్, వి. ఉషారాణి, ఏ. కొత్తపల్లి ప్రిన్సిపాల్ వై. స్వర్ణలత, ఉపాధ్యాయులు పెద్దాడ వెంకటరమణ, ఎల్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8


# పి -4 సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్





**ఒంగోలు : అస్త్రం న్యూస్ :** పి – 4 సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. మంగళవారం ఆమె నాగులుప్పలపాడు మండలంలోని పోతవరం గ్రామంలో పర్యటించారు. ఆ గ్రామంలో పి – 4 సర్వే తో పాటు భూముల రీసర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. పీ – 4 సర్వేలో భాగంగా స్థానికులతో మాట్లాడి వారి కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. సంక్షేమ పెన్షన్లను సచివాలయ సిబ్బంది అందిస్తున్న తీరును స్థానికుల ద్వారా కలెక్టర్ తెలుసుకున్నారు. పెన్షన్లు పంపిణీ చేసే సిబ్బంది ఏమైనా లంచం అడుగుతున్నారా?.. అని స్థానికులను కలెక్టర్ ప్రశ్నించారు. సకాలంలో పెన్షన్ అందుతోందని, సిబ్బంది తమతో సత్ప్రవర్తన కలిగి ఉంటున్నారని, తాము ఎవరికీ ఎలాంటి లంచం ఇవ్వడం లేదని గ్రామస్తులు ఈ సందర్భంగా కలెక్టరుకు తెలిపారు. అనంతరం గ్రామంలో రీసర్వే చేస్తున్న భూములను కలెక్టర్ పరిశీలించారు. రీ సర్వేలో నిర్లక్ష్యం వహించరాదని, మ్యుటేషన్ ప్రక్రియలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ముందస్తుగా నోటీసులు జారీ చేసి రైతుల సమక్షంలోనే సర్వే చేయాలని ఆమె పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట సర్వే శాఖ సహాయ సంచాలకులు శ్రీ. గౌస్ బాషా, ఎం.పి.డి.ఓ. మహాలక్ష్మి, తహసిల్దార్ ప్రవీణ్, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామివారి అష్టోత్తర కలశ స్నపన అభిషేకం వైభవంగా నిర్వహణ

**సింగరాయకొండ: అస్త్రం న్యూస్ :** సింగరాయకొండ, ప్రకాశం జిల్లా, ఫిబ్రవరి 25, 2025: శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం, పాత సింగరాయకొండలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామివారి అష్టోత్తర కలశ స్నపన అభిషేకం (108 కలశాలతో) మంగళవారం ఉదయం 8:00 గంటలకు భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ప్రత్యేక అభిషేకంలో పాల్గొని తీర్థ ప్రసాద స్వీకారం చేశారు. వేదపండితుల మంత్రోచ్చారణ మధ్య అర్చకులు 108 కలశాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించగా, ఆలయ పరిసరాలు భక్తి భావంతో నిండిపోయాయి. ఈ సందర్భంగా కార్యనిర్వహణ అధికారి పి. కృష్ణవేణి మాట్లాడుతూ, భక్తుల సహకారంతో ఈ మహోత్సవం విజయవంతంగా పూర్తయిందని, స్వామివారి అనుగ్రహం అందరికీ కలగాలని ఆకాంక్షించారు. భక్తులంతా స్వామివారి తీర్థ ప్రసాద స్వీకారం చేసి, ఆధ్యాత్మిక శాంతిని పొందారని తెలిపారు.దేవస్థానం తరపున మహోత్సవం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన భక్తులు, ఆలయ సిబ్బందికి అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.



## నేడు సంగమేశ్వరం ఆలయం కు రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్ సత్య రాక





**పొన్నలూరు : అస్త్రం న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సంగమేశ్వరం దేవస్థానం ను రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య దర్శించడం జరుగుతుందని పార్టీ కార్యాలయం నుండి పార్టీ అధ్యక్షులు అనూమోలు సాంబయ్య ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8 గంటలకు రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య సంగమేశ్వర ఆలయం దర్శించుకోవడం జరుగుతుందని కావున మండలంలో ఉండే నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరడం జరిగింది.

## త్రిపురాంతకం మండలం టి చెర్లోపల్లి కి 1.40 కోట్లతో చరిత్రలో మొదటి సారి గ్రామానికి రోడ్డు వేయించిన ఎరిక్షన్ బాబు



**త్రిపురాంతకం అస్త్రం న్యూస్:–** మండలం టి చెర్లోపల్లి గ్రామానికి ఏళ్ల తరబడి రోడ్డు లేనటువంటి పరిస్థితి. గ్రామ రవాణా విషయమై గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు స్వయంగా చొరవ తీసుకొని 1.40 కోట్ల రూపాయలతో తారు, సీసీ రోడ్డును నూతనంగా నిర్మించారు. దీంతో గ్రామం పుట్టినప్పటినుండి ఇప్పటికి రోడ్డు లేకపోవడం, ఎరిక్షన్ బాబు చొరవతో రోడ్డును నిర్మించడంతో గ్రామ ప్రజలు ఎరిక్షన్ బాబు కి ధన్యవాదములు తెలిపారు. ఎరిక్షన్ బాబు సహాయంతో రోడ్డు వేయడంతో తమ గ్రామ సమస్య తొలగిపోయిందని ఆనందం వ్యక్తం చేశారు...

## ముగిసిన" 6 రోజుల జ్ఞానజ్యోతి " శిక్షణా తరగతులు



యర్రగొండపాలెం అస్త్రం న్యూస్: మండలం లోని అంగన్ వాడీ టీచర్లకు గత 6 రోజుల నుంచి గవర్నమెంట్ హై స్కూల్ వై పాలెంలో జరుగుతున్న శిక్షణాతరగతులు నేటితో ముగిసినట్లు యంఇఓ ఆంజనేయులు తెలిపారు. ముఖ్య అతిధిగా హాజరైన యంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రాధమిక పాఠశాలలకు విద్యార్థుల పూర్వజీవితం అగన్ వాడీల సారధ్యంలోనే జరుగుతుందని ప్రీ ప్రైమరీ విద్యలో మంచి పునాది ఏర్పడితేనే వారికి మంచి విద్యాబోధన అందుతుందనీ దానికోసం అందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. చిన్న పిల్లలకు ఆటపాటలతో భయం పోగొట్టి స్వంత మనుషులకంటే ఎక్కువగా ప్రేమానురాగాలు పంచే తల్లులైన అంగన్ వాడీ ల సేవలు మరువలేమని , చక్కటి నడవడికతో సమయపాలనతో హాజరై చక్కని సహకారం తో శిక్షణా కార్యక్రమాలకు వచ్చిన అంగన్ వాడీలను అభినందించారు.ఇక్కడ ఆర్ పీ లు చక్కటి శిక్షణా తరగతులు నిర్వహించారనీ , నేర్చుకున్న మెళకువలు అంగన్ వాడీకేంద్రాలలో అమలుపరచి పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిధి యంఇఓ 2 మల్లూనాయక్ మాట్లాడుతూ ఆర్ పీ లు ఆనందోత్సాహాలతో ఉత్సాహంగా శిక్షణా తరగతులు నిర్వహించారనీ , ఏ రోజైనాకానీ విసుగు లేకుండా మంచి సపోర్ట్ తో పాల్గొన్న కార్యకర్తలను అభినందించారు. కార్యక్రమంలో ఆర్ పీ లు గా సూపర్ వైజర్లు శ్రీమతి పద్మజ , శ్రీమతి సుజాత , ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ , శ్రీ మల్లికార్జున రెడ్డి , శ్రీ వినయ్ చక్కగా టెక్నాలజీ ఆధారితంగా , ఆడియో వీడియో విధానంలో , కృత్యాధారితంగా , ఆటపాటలతో శిక్షణా తరగతులు నిర్వహించారని వారిని ప్రత్యేకించి అభినందించారు. రెడీనెస్ మేళా ను ఆర్ పి లు కృత్యాధారితంగా చక్కగా ప్రదర్శింప చేసి పూర్తి అవగాహన కల్పించారనీ ,అంగన్ వాడీ కార్యకర్తలు చక్కని ప్రదర్శనతో ఆకట్టుకున్నారనీ యం ఇ ఓ శ్రీ ఆంజనేయులు అభినందించారు. ఈ రోజు చక్కని ప్రతిభ కనబరచిన అంగన్ వాడీలు శ్రీమతి గురవమ్మ మరియు శంషాద్ లను బహుమతులతో అభినందించారు. కార్యక్రమంలో ఆర్ పి లతో పాటు సిఆర్ యంటీ లు మూర్తి , కోటేశ్వరరావు , దుర్గారావు , మరియు యల్లయ్య లు చక్కని సహకారం అందించారనీ యంఇఓలు అభినందించారు.



## ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణా శిబిరము

**సింగరాయకొండ: అస్త్రం న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలకు 120 రోజుల వృత్యాంతర శిక్షణలో భాగంగా సింగరాయకొండ మండలం బాలికల ఉన్నత పాఠశాలలో జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం ఆరు రోజులు పాటు దిగ్విజయంగా నిర్వహించారు.ఈ ఆరవ రోజు శిక్షణ కార్యక్రమంలో పిల్లల మేదోభివృద్ధి, సామాజిక భావోద్యోగం, భాష మరియు అక్షరాస్యత అభివృద్ధి అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. అర్రిబోయిన రాంబాబు, కీర్తి శ్రీనివాసులు, అంగన్వాడి సూపర్వైజర్లు రిజ్వాన, సైదాబీలు రిసోర్స్ పర్సన్స్ గా శిక్షణ ఇవ్వగా కోర్స్ డైరెక్టర్లుగా ఎంఈఓ లు ఆవుల శ్రీనివాసరావు,కత్తి శ్రీనివాసులు,పాఠశాల సహాయకులు రవిచంద్రలు వ్యవహరించారు.సిడిపిఓ మల్లేశ్వరి,ప్రథం శిక్షకులు వెంకటలక్ష్మి పరిశీలకులుగా పాల్గొని తగు సూచనలు సలహాలు ఇచ్చారు. శిక్షణ ముగింపు కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఎంఈఓ కోటపాటి నారాయణ హైకోర్టు న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు పాల్గొని అంగన్వాడీ సిబ్బంది తయారు చేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ పరిశీలించారు. అనంతరం చిన్నారులు అంగన్వాడీ కేంద్రంలో చదువు పూర్తి చేసుకున్న తర్వాత ప్రాథమిక పాఠశాలలోకి ప్రవేశం పొందు సమయంలో జరిపే గ్రాడ్యుయేషన్ డే కొరకు అంగన్వాడి సిబ్బంది తయారు చేసిన టి ఎల్ యం ధరించి శిక్షకులు అలరించారు.

## రక్తదానంచేసి మనిషి ప్రాణాలు కాపాడండి

### రక్తదానంపై యువతీ, యువకులు అపోహలు వీడాలి

### స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సుదీర్ బాబు



**(కనిగిరి అస్త్రంన్యూస్ ):** రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సుధీర్ బాబుకోరారు. స్థానిక ప్రవేట్ వైద్యశాలలో మహిళకు స్నేహ హస్తం ఆధ్వర్యంలో దాత అశోక్ రక్తదానం చేశారు. యువతీ యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా సుధీర్ బాబు కోరారు . రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారు, ఇతర అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతోమంది మృతి చెందుతున్నారని, 18 సంవత్సరాలు నిండిన యువత రక్తదానంపై ఆపోహలు వీడి ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యక రమైన జీవనం సాగించవచ్చునని అలాగే అన్నిటికంటే ముఖ్యంగా రక్తం అందించి ఒక నిండు ప్రాణం కాపాడటానికి ప్రత్యక్షంగా,పరోక్షంగా ప్రాణదాతలు కావాలని, ప్రతిరోజు ఎంతోమంది క్షతగాత్రులు, గర్భిణీలు, రక్తహీనత ఉన్నవాళ్లు తల సేమియా పిల్లలు రక్తం కోసం ఎదురుచూస్తూ ఉండటాన్ని మనం గమనిస్తూనే ఉన్నాము అందులో స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ భాగస్వామ్యం తో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట సభ్యులు రక్తదానం చేయడం జరుగుతుందని రక్తదానం చేసిన ప్రతి స్నేహ హస్తం కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ ఈరోజు అవసరమై సకాలంలో రక్తమందించి ప్రాణాలు కాపాడిన అశోక్ కు ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలిపారు

## పాకల లో ఘనంగా గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం



సింగరాయకొండ మండలం పాకల గ్రామంలోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం శివాలయ ప్రాంగణంలో అంగ రంగ వైభవంగా నిర్వహించడం జరిగింది శివాలయ ప్రాంగణంలోని రాత్రి 8:30 నిమిషాల నుంచి కళ్యాణ్మహోత్సవం కొత్తకోట వెంకటరావు ఆధ్వర్యంలో ప్రముఖ వేద పండితులు పాలేటి రాఘవేంద్ర శర్మ చేతుల మీదగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు అనంతరం నాయిబ్రాహ్మణ పేద విద్యార్థులకు నాదస్వరం మరియు డోలు బహుకరణ చేశారు తరువాత 9:30 గొప్ప నాదస్వర కచేరి శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు తరువాత స్వామివారు గ్రామ రథోత్సవం మేళాతాళాలతో మరియు శ్రీరామ కోలాట బృందం కోలాటం సంబరాల మధ్య ఈ నిర్వహించారు.

7
సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
తెలంగాణ
బుధవారం 26 -2-2025

# తపస్ బలపరచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలి

## బిజెపి ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి



**సూర్యాపేటజిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25,అస్త్రం న్యూస్ :** జాతీయ వాద ఉపాధ్యాయ సంఘం తపస్ బలపరిచిన ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో తపస్ జిల్లా అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయ ఉద్యోగ ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ వాద ఉపాధ్యాయ సంఘం తపస్ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు దేశభక్తి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు భోధన చేస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుందని అన్నారు. తపస్ లో వుండే ఉపాధ్యాయులు క్రమశిక్షణ కలిగిన వారని, వారు ప్రతి రోజు పాఠశాలకు వెళ్లి తరగతి గదిలో భోధన చేస్తారని, సెలవు పెట్టకుండా గైర్హాజరు కారని అన్నారు. తపస్ ఇచ్చిన మద్దతుతో తాను హైదరాబాదు రంగారెడ్డి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీగా విజయం సాధించానని అన్నారు. సూర్యాపేట జిల్లా లో ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు అందరూ పులి సరోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి జిల్లా నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో మూడు స్థానాలలో బిజెపి అభ్యర్థులు గెలవబోతున్నారని, ఉపాధ్యాయుల సమస్యల పై శాసనమండలిలో ప్రశ్నిస్తూ వారికి అండగా వుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి కేవలం 7.5% నిధులు కేటాయించిందని, జాతీయ సగటు 15% గా వుందని, అందులో సగం మాత్రమే తెలంగాణ లో కేటాయించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిఅర్ సి నివేదికను బయట పెట్టడం లేదని, డిఎలు పెంచడం లేదని, రిటైర్మెంట్ బెనిఫిట్లు ఇచ్చే పరిస్థితి లేకపోవడం వలన రిటైర్మెంట్ అయిన ఉపాధ్యాయులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడి దేశ గౌరవాన్ని పెంచారని, ఏదేశం వెళ్లినా ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ కి రెడ్ కార్పెట్ పరచి స్వాగతం పలుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ తాను గెలిస్తే ప్రభుత్వ పాఠశాలలో వసతుల కల్పన, మెరుగైన సౌకర్యాలు, ఆధునిక ల్యాబ్ ల ఏర్పాటు కు కేంద్రం నుండి నిధులు తీసుకుని వస్తానని అన్నారు. సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఇతర సిబ్బంది కి బేసిక్ పే ఇవ్వడంతో పాటు వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగైన స్థితిలో వుందని, దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని అన్నారు. ఈ సమావేశంలో తపస్ రాష్ట్ర అదనపు కార్యదర్శి తెలకలపల్లి పెంటయ్య మాట్లాడుతూ తపస్ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. తపస్ ఆధ్వర్యంలో 317 జివొ కు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఉద్యమం చేశామని ఆయన అన్నారు. నూతన జాతీయ విద్యావిధానం ద్వారా విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో మాజి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతా రెడ్డి, తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యామా రమేష్, మురళీధర్ రెడ్డి, చంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**అస్త్రం ప్రతినిధి:రాజన్న సిరిసిల్ల:** పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల, వేములవాడ డివిజన్ లకు సంబంధించి సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం సాయంత్రం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ నెల 27 వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించడానికి కేటాయించిన సిబ్బందికి బుధవారం ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా ఎన్నికల సామాగ్రి పంపిణీకి కౌంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలింగ్ సామాగ్రిని పంపిణి చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో త్రాగునీటి వసతి, భోజన వసతి కల్పించాలని అన్నారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికల సామాగ్రితో వారికి కేటాయించిన వాహనాలలో పోలింగ్ స్టేషన్లకు చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పరిశీలనలో ఆర్డీఓ లు రాధాభాయి, రాజేశ్వర్, తహశీల్దార్లు ఉమారాణి, మహేష్, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలి

## మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి



**అస్త్రం ప్రతినిధి:శంకరపట్నం:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పట్టబద్రులను కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం శంకరపట్నం మండల కేంద్రంలోని వేంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో పట్టభద్రులు, పార్టీశ్రేణులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టభద్రులు అండగా ఉండాలని కోరారు. అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డి కి వేయాలని ఆయన కోరారు. పోలింగ్ రోజున పట్టబద్రులంతా ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లేలా చూడాల్సిన బాధ్యత పార్టీ నాయకులపై ఉందన్నారు. పట్టబధ్రుల ఇళ్లకు వెళ్లి ఓటు వేశారో లేదో వాకబు చేయాలన్నారు. పోలింగ్ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు.సమావేశానికి ముందు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పలువురు పట్టబద్రులకు స్వయంగా ఫోన్ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యుదు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన పలువురు పట్టబధ్రులకు స్వయంగా ఫోన్ చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టి.తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు మన్మథరెడ్డి, కోంద్ర సురేష్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కే పట్టంగట్టాలి

## పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్



**అస్త్రం ప్రతినిధి తిమ్మాపూర్:**ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే పట్టంగట్టాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రైవేట్ టీచర్లతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని, మరిన్ని ఉద్యోగాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య నిర్మూలనకు పాటుపడు తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టభద్రులు మద్దతు తెలపాలని, అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులను నిలపలేని బీఆర్ఎస్ కాంగ్రెస్ పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ – బీజేపీ పార్టీలు దోస్తీ కట్టాయని ఆయన విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి మద్దతిస్తోందని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్,బీజేపీ కుట్రలను పట్టభద్రులు చిత్తు చేయాలని ఆయన కోరారు. బీజేపీ నాయకులకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీగా మారిందని ఆయన విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందన్నారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. అభివృద్ధిని చూసి ఓట్లేయండిమంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత 15 నెలలుగా మనం చేసిన అభివృద్ధి పనులు చూసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓట్లేసి గెలిపించాలన్నారు. బీజేపీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగానే 35 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని ఆయన చెప్పారు. ప్రతిపక్షాలు మాయమాటలకు మోసపోవద్దని, అభివృద్ధికి, ఉద్యోగాల కల్పనకు పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మద్దతు తెలపాలని మంత్రి ప్రభాకర్ కోరారు. బీఆర్ఎస్ పాలనలో ఊసే లేని ఉద్యోగాలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం జరిగిందని, ఉద్యోగాలు కల్పించాలన్న సోయి కేసీఆర్ సర్కార్ కు లేకుండా పోయిందని ఆయన ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోగానే 35 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించిందని ఆయన గుర్తు చేశారు. నిరుద్యోగులకు భరోసా కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తిమ్మాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, పార్టీ నాయకులు మామిడి అనిల్ కుమార్, బండారి రమేశ్ గౌడ్, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము, పోలు రమేశ్, రాములు యాదవ్, ఆశిఖ్ పాషా, ఎస్. లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ఇంత నిర్లక్ష్యమా ఆగ్రహం వ్యక్తం చేసిన కడప ఆర్డీవో





**సిద్ధవటం అస్త్రం ఫిబ్రవరి25:** మండలంలోని వంతాటిపల్లి గ్రామం లంక మల్ల అడవుల్లో వెలిసిన శ్రీ నిత్య పూజేశ్వర శివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఏర్పాట్లను కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ మంగళవారం పరిశీలించారు పంచలింగాల వద్ద శానిటేషన్ వర్క్ పై ఆయన పరిశీలించి ఆగ్రహం వ్యక్తం చేశారు మంచినీరు అపరిశుభ్రంగా ఉండడంతో ఆయన అసహనం వ్యక్తం చేస్తూ ఆశ్రమం నుండి పంచలింగాల వరకు మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టిన దుమ్ము విగసిపడటం పై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తూ భక్తుల సౌకర్యం మేరకు రోడ్డు మార్గాన నీళ్లు పిచికారి చేయాలని ఆయన అన్నారు సిబ్బంది కొంతమంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తున్నారంటూ వైద్య సిబ్బంది పవన్ కుమార్ అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మండల తాసిల్దార్ మాధవి లత రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాదు, వీఆర్వో, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# త్రాగునీటి ఎద్దడి ఎదుర్కొండి : సీఈవో ఓబులమ్మ

**సిద్ధవటం అస్త్రం ఫిబ్రవరి25:** సిద్ధవటం మండలంలోని మాధవరం1 గ్రామం డ్రింకింగ్ వాటర్ సి పి డబ్ల్యూ స్కీంను మంగళవారం జడ్పీ సీఈవో ఓబులమ్మ పరిశీలించి గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆమె అన్నారు ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో ఓబులమ్మ మంగళవారం మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా వేసవిని దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాథమిక దిశగా చర్యలు చేపట్టి పంచాయతీలో ఉన్న నిధులు ఎక్కువ శాతం ప్రజల త్రాగునీటి కోసం వాడాలని మంచినీటి ట్యాంకులు శుభ్రంగా పెట్టాలని సర్పంచ్ అవారు జానకిరామయ్య త్రాగునీటి పైపులు లీకేజీ లేకుండా చేపట్టాలని సిద్ధవటం పెన్నా నది నుండి వచ్చే మంచినీటి ప్రధాన పైపులు లీకేజ్ లేకుండా తనిఖీలు చేసి వేసవిలో నీటి ఎద్దడి ఎదుర్కోవాలని, శానిటేషన్ పనులు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమకూర్చాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి మెహతాబ్ యాస్మిన్, ఆర్డబ్ల్యూసీ డి ఈ, కిరణ్ కుమార్, ఏఈ, గులురాజు ప్రసాద్ పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీ నరసయ్య సచివాలయం సిబ్బంది వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

8
సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
తెలంగాణ
బుధవారం 26 -2-2025



## మహాశివరాత్రి పండగకు ముస్తాబైన శ్రీ శ్రీ శ్రీ త్రిలింగ సంగమేశ్వర ఆలయం



**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి,25):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ త్రిలింగ సంగమేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబు చేశారు. ఈనెల 26 నుంచి 28 వరకు జరిగే మహాశివరాత్రి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలువ పందిళ్లు, త్రాగునీరు, విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గణపతి మాట్లాడుతూ.. శివరాత్రి వేడుకలు మూడు రోజులు జరగనున్నట్లు తెలిపారు.

## ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించండి..

### మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్



**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 25:** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ సంస్థల అధినేత ఊట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతిస్తూ మొదటి ప్రాధాన్యత సీరియల్ నెంబర్ 2 లో ఒకటవ నంబర్ వేసి గెలిపించాలని మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం రోజు కరీంనగర్ లో సీఎం రేవంత్ రెడ్డి పట్టభద్రుల సంకల్పం సభతో నూటికి నూరు శాతం ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని పట్టబద్దుల అందరికీ ఎవరికి ఓటు వేయాలో తెలుసని తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూస్తున్నారని నరేందర్ రెడ్డి పై దుష్ప్రచారం చేస్తున్న బిజెపి పార్టీకి బుద్ధి వచ్చేలా తీర్పునిస్తారని అన్నారు.

## ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమాలు

**కొయ్యూరు : ఫిబ్రవరి 25 :** జ్ఞాన జ్యోతి 6 రోజుల శిక్షణ కార్య క్రమము నేటితో ముగిసింది అని సిడిపిఓ పి. విజయ కుమారి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.కార్యకర్తలకు 5 రకాల అభివృద్ధి అంశాల మీద పిల్లల యొక్క భావాలు తెలుసుకోవటం లో మెలుకువలు నేర్పించటం జరిగింది అన్నారు. కార్యకర్తలకు ప్రీ రెస్ట్, పోస్ట్ టెస్ట్ పెట్టటం జరిగింది మరియు ఈ శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్ అందించటం జరిగింది.మరియు జ్ఞాన జ్యోతి మన్యువల్ బుక్ ఇవ్వటం జరిగింది.మరియు ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఏఎమ్ఓ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కె భాస్కర్ రావు హాజరు కావటం జరిగింది. మరియు ఎంఈఓ రాంబాబు ,రిసోర్స్ పర్సన్ సురేష్ మాస్టారు,తలుపులు మాస్టారు,నారాయణ మాస్టారు ,సూపర్వైజర్ లు సునీత,కొండమ్మ,మహా లక్ష్మి ,బాలమణి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, డిఈఓ భాను హాజరు కావటం అయినది.



# ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు ముగ్గురు అధికారుల సస్పెండ్

**మఠంపల్లి, ఫిబ్రవరి 25, అస్త్రం న్యూస్ :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం ఎం పి డి ఓ బాణాల శ్రీనివాస్, ఎం పి ఓ నరేష్,(చెన్నాయిపాలెం )కిందితండాపంచాయతీ కార్యదర్శి బాల సైదులును సస్పెండ్ చేశారు.అలాగే ప్రస్తుతం అక్కడ పనిచేస్తున్న ప్రవీణ్ గతంలో అక్కడ పనిచేసిన విజయలక్ష్మి, జై సన్ రాజ్ లను డి పి ఓ ఆఫీస్ కు అటాచ్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఉత్తర్వులు జారిచేశారు.మండలంలోని కిందితండా కు చెందిన వార్డుల ఓటర్ల జాబితా సక్రమంగా చేయలేదని అలాగే పై తండాకు చెందిన 40ఓట్లను కిందితండాలో కలిపారని అదే తండాకు చెందిన భూక్యా బాబురావు ఎలక్షన్ కమిషన్ కు పిర్యాదు చేయగా ఉన్నతధికారులు వాటర్ల జాబితాను సరిచేయాలని ఆదేశాలు జారిచేశారు.కానీ ఎం పి డి ఓ, ఎం పి ఓ, పంచాయతీ కార్యదర్శి అంతా సక్రమంగానే ఉందని అధికారులకు రిపోర్ట్ చేసి చేతులు దులుపుకున్నారు.ఇది గమనించిన పిర్యాదుదారుడైన బాబురావు ఓటర్ లిస్ట్ ను మార్పు చేయకుండా అలాగే ఫైనల్ లిస్ట్ చేశారంటు ఎలక్షన్ కమీషర్ కు పిర్యాదు చేయగా దీనిని పరిగణలోకి తీసుకున్న కమీషనర్ సీరియస్ గా తీసుకొని విచారణ జరిపి సంభంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా కలక్టర్ ను అదేశించడంతో ఎలక్షన్ కమీషనర్ ఆదేశాల మేరకు మఠంపల్లి ఎం పి డి ఓ, ఎం పి ఓ, పంచాయతీ కార్యదర్శిలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారిచేశారు.వివరణ:ఈవిషయం పై జిల్లా పంచాయతీ అధికారి నారాయణ రెడ్డిని వివరణ కోరగా మఠంపల్లి మండలంలోని కిందితండాగ్రామంలో ఓటర్ల జాబితా ఫైనల్లో డ్రాఫ్టింగ్ విషయంలో మిస్ మ్యాచ్ చేశారని గుర్తుంచి ఎం పి డి ఓ, ఎం పి ఓ, గ్రామపంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేసినది వాస్తవమేనని వీరితోపాటు మరో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను డి పి ఓ కార్యాలయంకు ఏటాచ్ చేశామని తెలిపారు.

# సాయిరాం స్వామీజీ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం

**అస్త్రం ఉత్తరాంధ్ర జి మాడుగుల అల్లూరి సీతారామరాజు జిల్లా:** జి మాడుగుల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నేడు శివాలయం నిర్మాణం కోసం శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త భీమిలి సద్గురు సేవాశ్రమం నిర్వాహకులు సాయిరాం స్వామీజీ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.. ఈ శివాలయం మార్చి 30 ఉగాది పర్వదినాన శివాలయ ప్రారంభోత్సవము అలాగే శివలింగం ప్రతిష్టా కార్యక్రమం జరుగును.. ఈ సందర్భంగా సాయిరాం స్వామీజీ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఏ గ్రామంలోనైనా ఏ భగవంతుని విగ్రహాన్ని అయినా మీకు అందించడానికి నేను సిద్ధంగా ఉన్నానని మీరు మీ గ్రామాల్లో విగ్రహం కావాల్సి వస్తే శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద సంప్రదించి మీ యొక్క చిరునామా ఇచ్చి మమ్ములను సంప్రదించాలని కోరారు. ఇప్పటికే అల్లూరు జిల్లాతో పాటు ఒరిస్సా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో విగ్రహాలు అందించామని తెలిపారు. ఇందులో భాగంగానే మంగళవారం నాడు శ్రీ మహా శివలింగ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా భూమి పూజ నిర్వహించామని శివలింగాన్ని ఉగాది రోజున ప్రతిష్టించి భక్తులందరికీ అభిషేకాలు దర్శన భాగ్యం కలిగిస్తామని ప్రతి ఒక్కరికి ఆ పరమశివుడు అనుగ్రహం పొందాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరు ఐశ్వర్యాలతో ఉండి రైతులందరికీ మంచి పంటలు పండి అందరూ సుభిక్షంగా ఉండాలని ఆ మహా శివుని అనుగ్రహం పొందాలని కోరుకుంటూ ఈ



కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించి శివలింగ ప్రతిష్ట మహోత్సవానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్. మత్స్యరాస మత్స్యరాజు, నాయుడు, అయ్యప్ప సేవా ట్రస్ట్ సభ్యులు ఆతవ శ్రీను, వడ్డాది శ్రీనివాసరావు, గొర్లి గణేష్, ఆలయ పూజారి,మహిళలు పాల్గొన్నారు...



## రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో సంపూర్ణ బాలల వికాసం కార్యక్రమం

**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 25:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో నడుస్తున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల రుక్మాపూర్, కరీంనగర్ జిల్లా లో సొసైటీ ద్వారా నిర్వహిస్తున్న సంపూర్ణ ప్రాజెక్ట్ చొరవతో సంపూర్ణ బాలల వికాసం కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించనైనది. దీనిలో సామాజిక బావోద్వేగాలను ఎలా ఆదిగమించాలి అనేవి పిల్లలకు నేర్పించారు. (Circle Time Activity )వృత్త సమయం. ఇది పాఠశాలలో పిల్లలతో చేసే ఒక ప్రత్యేక సమయం. ఈ సమయంలో పిల్లలు వినడం, మాట్లాడటం, పంచుకోవడం వంటివి చేస్తారు. విద్యార్థుల్లో రక్షణ మరియు సానుకూల వాతావరణం నెలకొల్పడానికి ఇది సహాయపడుతుంది. ఈ కార్యక్రమంలో కర్నల్ సి రావు, డైరెక్టర్ కాళహస్తి, గౌతమి, టీచర్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పోస్టర్ ఆవిష్కరణ

**అస్త్రం ప్రతినిధి:రాజన్న సిరిసిల్ల:** ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఆవిష్కరించారు.ఈ నెల 24 నుండి 28 వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కుటుంబం, దేశ అభివృద్ధికి మహిళా సాధికారత ఎంతో అవసరమని, ప్రతీ ఒక్కరూ పొదుపు చేయడం అలవర్చుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ టీ.ఎన్.మల్లికార్జున రావు, జిల్లా ముఖ్యప్రణాళిక అధికారి పి.బి.శ్రీనివాస చారి, జిల్లా పౌరసంబంధాల అధికారి వి.శ్రీధర్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 200 పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు

### పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ ఆక్ట్ (144 సెక్షన్) అమలు.

### పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయి.

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.,

**అస్త్రం ప్రతినిధి:రాజన్న సిరిసిల్ల:** ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్వేచ్ఛాయుత వాతవరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు.ఈరోజు సిరిసిల్ల,తంగలపల్లి, చందుర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన భద్రత చర్యల మీద అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.ఈనెల 27 వ తేదీన జరుగు ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా 200 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఏర్పాటు చేసిన 41 పోలింగ్ కేంద్రాలో 23,347 మంది ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునేల పోలింగ్ పక్రియ మొదలు నుండి పూర్తి అయ్యేవరకు పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలోని పోలీస్ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా163 %దీచీూ% ఆక్ట్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని,ఎవరైనా చట్ట విరుద్ధంగా



ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పి తెలిపారు. ఎస్పీ పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ,రూరల్ సి.ఐ మొగిలి, చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
తెలంగాణ
బుధవారం 26 -2-2025

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్య లకు మొదటి

# ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి...

### పట్టభద్రుల, టీచర్సల సమస్యలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలి...

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ



**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 25 :** ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో పట్టభద్రుల ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థుల కోసం విస్తృత ప్రచారం నిర్వహించి, బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ అంజిరెడ్డి కి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల, ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, వారి సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. అందుకే నిరుద్యోగ పట్టభద్రులు, టీచర్స్ గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తగిన గుణపాఠం చెప్పారని, అభయంతోనే నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితిని కొనితెచ్చుకుందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత బిఆర్ఎస్ బాటలోనే నడుస్తుందన్నారు. నిరుద్యోగ పట్టభద్రులకు ప్రతినెల రూ.4000 ఇస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిందని, నేడు 14 నెలల కాలమైనా ఏ ఒక్కరికి నిరుద్యోగ భృతి ఇవ్వలేక పోయిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఒక్కో నిరుద్యోగి 54 వేల రూపాయలు బాకీ పడిందన్నారు. ఇక ఉద్యోగులు కనీసం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేని పరిస్థితిలో ఉన్నారని, టీచర్స్ అనేక సమస్యలు ఇబ్బందులతో బాధపడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు. పట్టభద్రుల, టీచర్స్ ల సమస్యల పరిష్కారం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ భృతి హామీ తో నిరుద్యోగ పట్టబద్రుల ఓట్లు దండుకొని మోసం చేసిన కాంగ్రెస్ కు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు కనీస బెనిఫిట్స్ కూడా అందించలేని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి టీచర్స్ కూడా తగిన బుద్ధి చెప్తారన్నారు. పట్టభద్రుల, టీచర్స్ ల సమస్యల కోసం కొట్లాడింది. ముఖ్యంగా 317 జీవో కు వ్యతిరేకంగా ఉద్యమించింది కేవలం బిజెపి యే నని ఈ సందర్భంగా చెప్పారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఆశీర్వదిస్తే పట్టభద్రుల, టీచర్స్ గొంతుకను శాసనమండలిలో వినిపించి, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలసాగరము అంజయ్య, బద్దెనపల్లి రాజు, రామడుగు ప్రశాంత్, మహేష్, రవి, హరీష్, కార్తీక్, సతీష్, కాంతం, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

### ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ముస్తాబవుతున్న ఆలయం

### మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**అస్త్రం ప్రతినిధి: వేములవాడ:** దక్షిణకాశీ క్షేత్రం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు దర్శించుకుని, మహాశివరాత్రి జాతర సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆలయ అధికారులు పలు సూచనలు చేశారు. క్యూ లైన్లు, కోడె మొక్కు లైన్, ధర్మగుండం, ప్రధాన ద్వారం, ప్రసాదం తయారీ కేంద్రాన్ని, అంబేద్కర్ కూడలిని పరిశీలించారు. ఎక్కువ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా క్షేత్ర స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టామని వివరించారు.కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ మహేష్, ఈఈ రాజేష్, సీఐ వీరప్రసాద్, తదితరులు ఉన్నారు.

## రైతు కుటుంబానికి తక్షణ సహాయం కింద లక్ష రూపాయలు అందజేత జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



**అస్త్రం ప్రతినిధి:రాజన్న సిరిసిల్ల:** ఆత్మహత్య చేసుకుని చనిపోయిన రైతు కుటుంబానికి తక్షణ సహాయం కింద లక్ష రూపాయలను అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అప్పుల బాధతో ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని దేవయ్య అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని , అతని కుటుంబానికి ప్రభుత్వం తరపున తక్షణ సహాయం కింద లక్ష రూపాయలు అందిస్తున్నామని, మంగళవారం అధికారుల చేతుల మీదుగా చనిపోయిన రైతు సతీమణి పద్మకు లక్ష రూపాయలు చెక్కు పంపిణీ చేశామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## శివరాత్రి కి ముస్తాబైన చౌటపల్లి శివాలయం

**మఠంపల్లి, ఫిబ్రవరి 25,అస్త్రం:** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల పరిధిలో గల శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం శివరాత్రి వేడుకలకు ముస్తాబైంది.ఎన్నో ఏండ్ల చరిత్ర కలిగిన శివాలయంలో నాగుల చవితి తోపాటు శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరుపనున్నట్లు చౌటపల్లి గ్రామానికి చెందిన ప్రజలు అందరూ పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని దేవాలయ కార్యనిర్వహణ అధికారి నాగేళ్ల శంభిరెడ్డి కోరారు.





## బిల్డింగ్ పర్మిషన్ ప్రకారం నిర్మాణాలు చేస్తున్నారా..

అస్త్రం ప్రతినిధి:ముస్తాబాద్ మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ అనుమతులు పొందకుండానే బిల్డింగ్ కట్టడాలు చేపడుతున్నారు. సిద్దిపేట కామారెడ్డి ప్రధాన రహదారి ఇరువైపులా 60 ఫీట్ల సెట్ బ్యాక్ కు పర్మిషన్ ఉండగా 50 ఫీట్ల లో సెట్ బ్యాక్ లో నిర్మాణం చేపడుతున్నారు అధికారులు పర్మిషన్ ఇచ్చి వదిలేస్తున్నారు పర్మిషన్ పొందిన నిర్మాణదారుడు అనుమతులకు విరుద్ధంగా కట్టడాలు చేపడుతున్నారు ఎవరైనా ఫిర్యాదు చేస్తే తాత్కాలికంగా పనులు నిలిపివేయగా వారం రోజుల తర్వాత యధావిధిగా నిర్మాణాలు చేపడుతున్నారు.మొదట్లో గుర్తించట్లే.. అక్రమ నిర్మాణాలను గుర్తిస్తే కూల్చివేతల వరకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. రహదారి విస్తీర్ణం, భవనం స్థాయి ఆధారంగా సెట్ బ్యాక్ లు, పార్కింగ్ స్థలం కేటాయిస్తున్నారా.. లేదా అనే వాటిని నిర్మాణ దశలోనే గుర్తించాలి. , ప్రభుత్వ స్థలాలు, కాల్వలు, శిఖం భూముల్లో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు అందిన వెంటనే అడ్డుకోవాలి. బిల్డింగ్ పర్మిషన్ ప్రకారం నిర్మాణాలు చేస్తున్నారా.. లేదా అని పరిశీలించాలి. . ఇలా చేస్తే అక్రమ నిర్మాణాలను అరికట్టే అవకాశం ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.అక్రమ నిర్మాణాలను పరిశీలించి వాటిపై చర్యలు చేపట్టి అక్రమ నిర్మాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు అంటున్నారు.

## సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై సి ఎస్ శాంతి కుమారి కి ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మధుసూదనాచారి,ఎంఎల్ఏ వివేకానంద,ఎంఎల్ఏ సజయ్ కుమార్



**అస్త్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల:** బిఆర్ఎస్ ఎం ఎల్ సి మధుసూదనాచారి సచివాలయం మీడియా పాయింట్ సిరిసిల్లలో కేటీఆర్ పై అభిమానంతో ఓ అభిమాని టీ షాప్ నిర్వహిస్తున్నారు.ట్రేడ్ లైసెన్స్ లేదని షాప్ క్లోజ్ చేయడమే కాకుండా... వ్యక్తిగతంగా ఆ వ్యక్తిని ఇబ్బందుల గురిచేస్తున్నారు. సిరిసిల్ల కలెక్టర్ అధికార దర్పంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అధికారం దుర్వినియోగం చేసి ప్రజల్ని భయపెడుతున్నారు. సిరిసిల్ల కలెక్టర్ తీరుపై సిఎస్ కు ఫిర్యాదు చేశం.ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మిల్క్ సెంటర్ ని క్లోజ్ చేశారు.బిఆర్ఎస్ కు అనుకూలంగా ఉన్న వారి నీ అనవసరంగా ఇబ్బంది.పెడుతున్నారు.వివేకానంద గౌడ్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే రాష్ట్ర పాలన పాలన ఏ విధంగా ఉందో సీఎం మాటలను బట్టి అర్థమవుతుంది. ఒక పైరవీ చేయమని అంటే.. నాలుగు పైరవీలు చేస్తున్నారని సీఎం అన్నారు. పాలన పై పట్టు ఎలా ఉందో సీఎం మాటలో కనిపిస్తుంది రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ పని చేస్తున్నారు అధికారులు. టీ షాప్ యజమానిని ఇప్పుడు ఇబ్బంది పెట్టారు.ఇలా మొదటి సారి కాదు.కొంత మంది అధికారులు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టే పనిలో ఉన్నారు.కొందరు ఐపీఎస్ లు కేటీఆర్,హరీష్ రావు ల పేర్లు చెప్పాలని అని ఇబ్బంది పెడుతున్నారు. రాష్ట్రంలో అధికారుల పనితీరుపై సి.ఎస్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశాం. కొంత మంది అధికారులు కాంగ్రెస్ కు తొత్తు లాగా పనిచేస్తున్నారు. చర్యలు తీసుకొని నియంత్రించాలి లేకపోతే బిఆర్ఎస్ పార్టీ నుండి ఆందోళన చేస్తాం

# ఉపాధ్యాయ ఎంఎల్సి ఎన్నికలు కు పటిష్ట బందోబస్తు

**బందోబస్తు కి 300 మంది పోలీసులు.**

**163 బి ఎన్ ఎస్ ఎస్ ఆక్ట్ (144 సెక్షన్) అమలు**

**ఓటరు కానీవారు పోలింగ్ కేంద్రం వద్దకు అనుమతి లేదు.**

**పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయి.**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**




**సూర్యాపేటజిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25,అస్త్రం న్యూస్ :** 27వ తేదీన జరగనున్న నల్గొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సామాగ్రికి రక్షణ, పోలింగ్ కేంద్రాల వద్ద ప్రణాళిక ప్రకారం విధులు నిర్వర్తించాలని పోలీసు సిబ్బందికి, అధికారులకు సూచించారు. ఎన్నికల సామాగ్రి తరలించడం, వాటికి రక్షణ కల్పించడం పోలీసు ప్రాథమిక విధి అని, మార్గం లో అన్ని స్థితిగతులు పరిశీలించాలని, ఇబ్బందులు వస్తే అధికారులకు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులకు సమాచార ఇవ్వాలని సూచించారు. పోలింగ్ బూత్ ల వద్ద ఓటర్లు క్యూ లైనులో ఉండాలన్నారు. పోలీసులు పోలింగ్ బూత్ అధికారి అనుమతి లేకుండా బూత్ లోకి వెళ్ళవద్దు అని సూచించారు. ఇతరులను పోలింగ్ బూత్ లోకి అనుమతించద్దు అన్నారు.ఈ నెల 27 వ తేదీన జరుగనున్న నల్గొండ- ఖమ్మం - వరంగల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంభందించి జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో మొత్తం 23 పోలింగ్ కేంద్రాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతుందనీ వివరించారు. దీనికి సంభందించి 300 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు అని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. ఆయుధ పహారాలో పోలింగ్ సామాగ్రిని తరలించడం జరుగుతుంది అన్నారు. ఏడు రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, 23 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 8 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశాం అన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద స్టాటిస్టికల్ సిబ్బంది ఉంటారని, సి సి కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందన్నారు. పౌరులు, ఓటర్లు నియమ నిబంధనలు పాటించాలని ఎస్పి కోరారు. ఓటరు గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని, క్యూ లైనులో నిల్చొని ఓటు వెయ్యాలని, ఎన్నికల సిబ్బందికి ప్రతిఒక్కరూ సహకరించాలని, ఎవరూ తగాదాలు పెట్టుకోవద్దని, బయట ప్రచారం చేయవద్దని, సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ బూత్ లోకి అనుమతి లేదు అని గ్రహించాల న్నారు. 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ (144సెక్షన్) అమలులో ఉన్నదని, పోలింగ్ బూత్ వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఎన్నికల నియమావళి ప్రకారం ఆంక్షలు ఉంటాయన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా ఓటు వెయ్యాలని ఎస్పీ వివరించారు.